Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 97 Issue No : 97 | బుధవారం Wednesday | ఫిబ్రవరి 18, 2026 18 FEBRUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




## ఏఐ సృష్టికర్తల్లో భారతీయులే ఎక్కువ కానీ..!

న్యూఢిల్లీ : భారత్‌లో అట్టహాసంగా ప్రారం భమైన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకగా నిలుస్తోంది. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఈ ఐదు రోజుల సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రతినిధులు, సుందర్ పిచాయ్ , సామ్ ఆల్ట్‌మన్ వంటి దిగ్గజ సీఈఓలు హాజర య్యారు. సాఫ్ట్‌వేర్ స్థానాన్ని ఏఐ భర్తీ చేయబోతున్న ఈ కీలక సమయంలో, భారత్ కేవలం ఒక వినియోగదారు దేశంగానే మిగిలిపోతుందా లేక సృష్టికర్త గా ఎదుగుతుందా అన్న చర్చ ఇప్పుడు టెక్ ప్రపంచంలో జరుగుతోంది.

- మిగతా 2లో..

### ఫ్రాన్స్ సహకారంతో..
### ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లే హెలికాప్టర్
# తయారుచేస్తాం

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- ముంబైలో ద్వైపాక్షిక అంశాలపై మోదీ, మేక్రాన్ చర్చలు
- భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవి అన్న మోదీ
- ఫ్రాన్స్ భారత్‌కు దశాబ్దాలుగా వ్యూహాత్మక భాగస్వామి అని వెల్లడి



ముంబై : ఫ్రాన్స్ సహకారంతో ఎవరెస్ట్ అంత ఎత్తుకు వెళ్లగలిగే హెలికాప్టర్‌ను తయారుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ముంబైలోని లోక్ భవన్‌లో సమావేశమైన ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అంతకుముందు, కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్ బస్ హెచ్-125 హెలికాప్టర్ల తయారీ అసెంబ్లీ లైన్‌ను మోదీ, మేక్రాన్ కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, భారత్, ఫ్రాన్స్ సంబంధాలు ప్రత్యేకమైనవని అన్నారు. ఆ దేశం దశాబ్దాలుగా భారతదేశానికి వ్యూహాత్మక భాగస్వామిగా ఉందని అన్నారు. కాగా, మేక్రాన్ తన పర్యటనలో భాగంగా ఢిల్లీలో జరగనున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొననున్నారు. మేక్రాన్ నేటి నుంచి మూడు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు.

2 లో

### గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో
### ప్రభుత్వ స్కూళ్లకు బాలల
# దూరం!

- వన్ క్లాస్ - వన్ టీచర్ పాఠశాలలను 33శాతానికి పెంచాం
- రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తాం
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి: గత ప్రభుత్వం 2019-24 నడుమ జీవో 117 తేవడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక జీవో 117 రద్దుచేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ...గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం చాలా కీలకమైంది. గతంలో 3శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33శాతానికి పెంచాం. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అంది, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం.

2 - పేజీలో



### రూ.194 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల
# భవనాల నిర్మాణం

- 976 పీహెచ్సీ భవనాలకు రిపేర్లు చేపట్టాం
- వైద్యసేవల బలోపేతానికి 2500 డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది నియామకం
- వ్యక్తి ఆధారిత సేవలకోసం 'సంజీవని'ని సీఎం తీసుకొచ్చారు
- శాసన మండలిలో మంత్రి సత్యకుమార్ యాదవ్

2 లో..

# లడ్డూ కల్తీ నిజం..

- అప్పటి టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డే కల్తీ జరిగిందని అంగీకారం
- హెరిటేజ్‌పై ఆరోపణలు - ఆధారాలు ఎక్కడ?
- కల్తీతో సంబంధం లేని సంస్థను లాగి దృష్టి మళ్లింపు
- హిందూ సంప్రదాయాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు
- నిజం దాగదు, బాధ్యులపై చర్యలు తప్పవని మండలిలో హెచ్చరించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

2 పేజీలో..



### శ్రీవారి నెయ్యి టెండర్లపై టీటీడీ క్లారిటీ..
# ఆరోపణల్లో వాస్తవం లేదు!



- నందిని డైరీని తప్పించలేదని, 62 శాతం వారే సరఫరా వారే చేస్తున్నారని వెల్లడి
- ధరల పెంపునకు పాల సేకరణ వ్యయం పెరగడమే కారణమని స్పష్టీకరణ
- టెండర్ల ప్రక్రియ నిపుణుల సూచనలతో పారదర్శకంగా జరిగిందన్న టీటీడీ
- ప్రసాదాల నాణ్యత, పవిత్రత కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటన

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి కొనుగోలు టెండర్ల ప్రక్రియపై ఇటీవల వస్తున్న ఆరోపణలపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) స్పందించింది. టెండర్ల కేటాయింపు అత్యంత పారదర్శకంగా జరిగిందని, ఇందులో ఎలాంటి అవకతవకలకు తావులేదని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కొన్ని సంస్థలకు అనుకూలంగా వ్యవహరించారని, ధరలు పెంచి కట్టబెట్టారని వస్తున్న ఆరోపణలను ఆయన ఆధారాలతో సహా ఖండించారు.


- మిగతా 2లో..

### గంజాయి అదుపునకు
# కఠిన చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజుల విరామం అనంతరం మంగళవారం నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. శాసనసభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు.

- ప్రస్తుతం అదుపులోనే ఉందన్న హోంమత్రి
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో వెల్లడించిన మంత్రి అనిత

2 పేజీలో..





ప్రజాభూమి

బుధవారం, ఫిబ్రవరి 18, 2026


# సంపాదకీయం

## వన్యప్రాణులను కాపాడుకుందాం !



ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవిపందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# లడ్డూ కల్తీ నిజం..

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** మంగళవారం శాసనమండలిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు వైసీపీ ఎమ్మెల్సీలపై, ఆ పార్టీ నేతలపై ఆగ్రహంతో విరుచుకుపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని అప్పటి టీటీడీ ఛైర్మన్ స్వయంగా ఒప్పుకున్న వాస్తవాన్ని దాచిపెట్టి, సిగ్గుపడాల్సింది పోయి వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై ఎదురు దాడులు చేయడం, సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. కల్తీ జరిగిందని ఒప్పుకున్న తర్వాత కూడా బాధ్యత నుంచి తప్పించుకోవడానికి కుట్ర రాజకీయాలు చేయడం వైసీపీ తీరుకు నిదర్శనమన్నారు. మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్వయంగా లడ్డూ కల్తీ విషయాన్ని ఒప్పుకున్నారు అనే నిజాన్ని ప్రజలు మరచిపోరన్నారు. అయినా ఈ రోజు అదే వైసీపీ నేతలు దాన్ని మళ్లించేందుకు కొత్త ఆరోపణలు తీసుకురావడం, నిజాలను వక్రీకరించడం అత్యంత ఖండనీయం అని పేర్కొన్నారు. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయాలనుకోవడం రాజకీయ దిగజారుడుతనం అని విమర్శించారు. హెరిటేజ్ ఇష్యూపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు ఒక్క ఆధారం అయినా చూపించగలరా? అని మంత్రి సూటిగా ప్రశ్నించారు. కల్తీతో ఎలాంటి సంబంధం లేని హెరిటేజ్ సంస్థ పేరును లాగడం ద్వారా అసలు అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆధారాల్లేని ఆరోపణలు చేస్తే చట్టపరంగా, నైతికంగా సమాధానం చెప్పాల్సిందే అని హెచ్చరించారు. అదే విధంగా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల శ్రీవారి ఆలయానికి వెళ్లి డిక్లరేషన్ ఎందుకు ఇవ్వడం లేదు? అని మంత్రి ప్రశ్నించారు. హిందూ సంప్రదాయాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని, ఎందుకంటే హిందువుల మనోభావాలను దెబ్బతీసింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టంగా తెలుసు అని వ్యాఖ్యానించారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు వంటి పవిత్ర సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీయడానికి వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మంత్రి హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ఒప్పుకున్న వాస్తవం నుంచి



తప్పించుకునే ప్రయత్నాలు ఎంత చేసినా నిజం దాగదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

### రూ.194 కోట్లతో 100 ప్రాథమిక

# ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం

**ప్రజా8ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో రూ. 194 కోట్ల వ్యయంతో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పిహెచ్‌సిలు) నిర్మాణం జరుగుతోందని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 1144 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పిహెచ్‌సిలు) పనిచేస్తున్నాయని, వాటికి సొంత భవనాలున్నాయని మంత్రి తెలిపారు. మరో 88 పీహెచ్సీలను మంజూరు చేశామని, వాటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. శాసన మండలిలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలకు సంబంధించి పలువురు సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. 12 పీహెచ్సీలకు కొత్త భవనాలు అవసరమని గుర్తించామని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ పేదలకు విస్తృతమైన వైద్య సేవల్ని అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్ని మరింత పటిష్టం చేశామన్నారు. 976 పిహెచ్సీ భవనాలకు పూర్తి స్థాయిలో రిపేర్లు చేపట్టామని, అలాగే 152 కొత్త పిహెచ్సీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నామని మంత్రి వివరించారు.

**త్వరలో 110 మంది డాక్టర్ల నియామకం**

గ్రామీణ ప్రాంతాల్లో 1144 పీహెచ్‌సిలు, పట్టణ ప్రాంతాల్లో 560 యుపిహెచ్‌సీలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గ్రామీణ,



పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవల్ని మరింత చేరువ చేసేందుకు ఇటీవల 2500 మంది డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బందిని నియమించామని, మరో 110 మంది డాక్టర్లను త్వరలో నియమించేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి సభకు తెలిపారు. వ్యక్తి ఆధారంగా (ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు) ముందస్తు ఆరోగ్య సంరక్షణా చర్యల్ని(ప్రివెంటివ్ హెల్త్ కేర్) చేపట్టాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 'సంజీవని' కార్యక్రమాన్ని తీసుకొచ్చారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కావాల్సిన సిబ్బంది నియామకానికి టాటా ఎండి తోనూ, అదేవిధంగా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం గేట్స్ ఫౌండేషన్ తోనూ ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకుందన్నారు. సంజీవని కార్యక్రమం అమలులో భాగంగా సిబ్బంది అందరికీ శిక్షణ కూడా ఇచ్చామన్నారు.

**కొత్తగా 19 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశాం**

పీహెచ్సీల్లో అవకాశం ఉన్నచోట శిక్షణ పొందిన డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్ ప్రసవాల్ని నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రసవాలు చేసేందుకు అల్ట్రా స్కాన్లు, టిఫా స్కాన్ల అవసరముంటుందని, 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో (సిహెచ్‌సిల్లో) ఇవి జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరి హెల్త్ రికార్డును డిజిటలైజ్ చేయాలనే ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబిడిఎం) యూనిక్ ఐడీని కూడా క్రియేట్ చేస్తున్నామన్నారు. 25 నెలల్లో 19 డయాలసిస్ సెంటర్లను మంజూరు చేశామని మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. పిహెచ్సీల్లో డయాలసిస్ సెంటర్లు లేవని, సిహెచ్సీల్లోనే ఉన్నాయని మంత్రి సభకు వివరించారు.

### శ్రీవారి నెయ్యి టెండర్లపై టీటీడీ క్లారిటీ..

# ఆరోపణల్లో వాస్తవం లేదు!

**నందిని డైరీని తప్పించలేదు**

ప్రముఖ కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్) బ్రాండ్ అయిన 'నందిని' డైరీని తప్పించారనే ప్రచారంలో వాస్తవం లేదని టీటీడీ ఛైర్మన్ తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు నిర్వహించిన మొత్తం 7 టెండర్లలో 4 టెండర్లను నందిని డైరీనే దక్కించుకుందని వివరించారు. దీని ద్వారా మొత్తం 40 లక్షల కిలోల నెయ్యి సరఫరాకు నందిని అర్హత సాధించిందని, ప్రస్తుతం టీటీడీకి అవసరమైన నెయ్యిలో 62 శాతం వాటాను ఆ సంస్థే అందిస్తోందని పేర్కొన్నారు. ఆసక్తికరంగా, 2019-24 మధ్య కాలంలో నందిని డైరీకి టీటీడీ నుంచి ఎటువంటి టెండర్లు లభించలేదనే విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు.

**ధరల పెంపు సహజమే**

టెండర్లలో ధరలు పెంచి ఆర్డర్లు ఇచ్చారని, కమీషన్ల కోసమే ఇలా చేశారని వస్తున్న విమర్శలపైనా టీటీడీ వివరణ ఇచ్చింది. 2016లో లీటరు ఆవు పాల ధర రూ.17-20 ఉండగా, కిలో నెయ్యి ధర రూ.278గా ఉండేదని తెలిపారు. ప్రస్తుతం పాల సేకరణ ధర రూ.42కు (సుమారు 147 శాతం పెరుగుదల) చేరినందున, నెయ్యి మార్కెట్ ధర కూడా దానికి అనుగుణంగా రూ.658కి (సుమారు 137 శాతం పెరుగుదల) పెరిగిందన్నారు. జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్ డీడీబీ) నిపుణుల సూచనలు, దేశవ్యాప్త హోల్‌సేల్ మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే అత్యంత పారదర్శకంగా ధరలను ఖరారు చేశామని స్పష్టం చేశారు.

**ఇతర డైరీలకూ అవకాశం**

కేవలం ఇందాపూర్ డైరీకే టెండర్లు కట్టబెట్టారన్న ఆరోపణను కూడా టీటీడీ తోసిపుచ్చింది. మొత్తం 7 టెండర్లలో ఇందాపూర్ డైరీ కేవలం 2 టెండర్లను మాత్రమే దక్కించుకుని 10 లక్షల కిలోల నెయ్యిని సరఫరా చేస్తోందని తెలిపారు. టెండర్లలో పాల్గొన్న వాటిలో నాణ్యతా ప్రమాణాల ప్రకారం అర్హత సాధించిన నందిని, మదర్ డైరీ, సంగం, ఇందాపూర్ డైరీలకు ఆర్డర్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఒక టెండర్‌లో గెలుపొందిన నందిని డైరీ, పెరిగిన ధరల కారణంగా తాము 20 లక్షల కిలోలకు బదులు 10 లక్షల కిలోల నెయ్యిని మాత్రమే సరఫరా చేయగలమని వెల్లడించిందని టీటీడీ పేర్కొంది. శ్రీవారి ప్రసాదాల తయారీకి నెయ్యి సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేందుకే, నిబంధనల ప్రకారం ఎల్2గా నిలిచిన ఇతర జాతీయ స్థాయి డైరీలకు అవకాశం కల్పించాల్సి వచ్చిందని వివరించారు. టెండర్ దక్కించుకున్న అన్ని కంపెనీలు ఎఫ్ఎస్ఎస్ఏఐ, ఎన్ డీడీబీ నిబంధనలను కచ్చితంగా పాటిస్తున్నాయని, శ్రీవారి ప్రసాదాల నాణ్యత, పవిత్రతను కాపాడటానికి టీటీడీ బోర్డు కట్టుబడి ఉందని ఛైర్మన్ బీఆర్ నాయుడు పునరుద్ఘాటించారు.

### గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో

# ప్రభుత్వ స్కూళ్లకు బాలల దూరం!

ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చాం. ఏపీలో 5స్టార్ రేటింగ్ ఉన్నవి లేవు. 40శాతం 1,2లో స్టార్ లో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నది ప్రజాప్రభుత్వ లక్ష్యం. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత మాపై ఉంది. ఎక్కడ క్లాస్ రూమ్స్ అవసరం ఉందో, అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించాం. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయి. బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ. వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది. 2014-19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ... గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించింది. నాడు- నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడింది. వాటి కారణంగా నేటికి కూడా అనేక చోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యాన నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టి, పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేపట్టారు. మనబడి -- మన భవిష్యత్ పేరిట పాఠశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతోంది. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు, తరగతి గదులను సత్వరం పూర్తిచేయాల్సిందిగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



2019 ఎన్నికలకు ముందు తిత్లీ తుపానులో అనేక పాఠశాలలు దెబ్బతిన్నాయి. నాటి చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసినప్పటికీ, టీడీపీ సానుభూతిపరులు పనులు చేశారనే కారణంతో వైసీపీ ప్రభుత్వం వాటి బిల్లులు చెల్లించలేదు. గత ఐదేళ్లలో నాడు-నేడు అక్రమాలపై చర్యలు తీసుకోండి. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు పూర్తిచేయాల్సిందిగా గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.

# గంజాయి అదుపునకు కఠిన చర్యలు

ఆంధ్రా ఒడిస్సా సరిహద్దులో గంజాయి నియంత్రణపై పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రశ్న లేవనెత్తారు. హోం మంత్రి వంగలపూడి అనిత సమాధానమిస్తూ... ప్రస్తుతం రాష్ట్రంలో గంజాయి నియంత్రణలో ఉందని, కూటమి ప్రభుత్వం రాగానే గంజాయిపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రం గంజాయి కేంద్రంగా మారిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నియంత్రణ లేకుండా పోయిందని హోంమంతి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే



గంజాయి రవాణా, సాగుపై కఠిన చర్యలు చేపట్టిందని వివరించారు. ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసి గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 35 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి గంజాయి రవాణాను అరికట్టామని తెలిపారు. గంజాయి సాగు, రవాణాపై నిరంతర నిఘా పెట్టామన్నారు. 47 ప్రాంతాల్లో డ్రోన్‌ల ద్వారా నిఘా చేసి, అక్రమ సాగును గుర్తించి ధ్వంసం చేస్తున్నామని వివరించారు. గంజాయి తరలించే వారిపై 1,400కు పైగా కేసులు నమోదు చేశామని మంత్రి తెలిపారు. గంజాయి వల్ల కలిగే దుష్ఫలితాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పొరుగు రాష్ట్రాల పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఇకపోతే అసెంబ్లీ ఆడియో సమస్య కారణంగా సమావేశాలు గంట ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. బడ్జెట్ రోజు సమస్య తలెత్తడంతో ఆ రోజు సరి చేశారు అధికారులు. అయితే, మళ్ళీ అదే సమస్య తలెత్తడంతో అసెంబ్లీ సాంకేతిక సిబ్బంది సరి చేసే ప్రయత్నం చేశారు. గంట సమయం పడుతుందని స్పీకర్ కార్యాలయానికి సిబ్బంది తెలియజేశారు. దీంతో సభను గంట పాటు వాయిదా వేస్తున్నట్టు డిప్యూటీ స్పీకర్ ప్రకటించారు.

# ఏఐ సృష్టికర్తల్లో భారతీయులే ఎక్కువ - కానీ..!

**ప్రపంచ మేధస్సు మనది.. సంస్థలు వారివి :** అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న ఓపెన్ ఏఐ, ఆంత్రోపిక్, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థల్లోని ఏఐ ప్రాజెక్టుల వెనుక భారతీయుల మేధస్సు కీలక పాత్ర పోషిస్తోంది. భారతీయులు అభివృద్ధి చేస్తున్న ఈ టెక్నాలజీ లాభాలు మాత్రం విదేశీ కార్పొరేట్ సంస్థలకే చేరుతున్నాయి. మన దేశంలో ప్రతిభ ఉన్నప్పటికీ, మేడ్ ఇన్ ఇండియా ఏఐ టూల్స్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో మన వ్యవస్థ ఇంకా వెనుకబడే ఉంది. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహా మౌలిక సదుపాయాలు, నిధుల లభ్యత ఇక్కడ లేకపోవడం ప్రధాన లోపంగా మారుతోంది.

**మౌలిక సదుపాయాల లోటు - చిప్ కొరత :** ఏఐ రంగంలో భారత్ చైనా, అమెరికాలను ఢీకొట్టాలంటే కేవలం కోడింగ్ తెలిసిన వ్యక్తులు ఉంటే సరిపోదు, భారీ స్థాయిలో కంప్యూటింగ్ పవర్ ( అవసరం. మన దేశంలో హై-ఎండ్ జీపీయూ చిప్‌ల కొరత , డేటా సెంటర్ల మౌలిక సదుపాయాలు ఆశించిన స్థాయిలో లేవు. భారత్ డేటా పరంగా ధనిక దేశం. ప్రపంచ డేటాలో 20 శాతం మనదే అయినప్పటికీ, ఆ డేటాను ప్రాసెస్ చేసి సొంత మోడల్స్‌ను తయారు చేయడానికి అవసరమైన హార్డ్‌వేర్ కోసం మనం ఇప్పటికీ విదేశాలపైనే ఆధారపడుతున్నాం.

**భారత ఏఐ ప్రయాణం - సవాళ్లు**

ప్రస్తుత సమ్మిట్‌లో భారత్ ఇండియా ఏఐ మిషన్ ద్వారా రూ. 10,300 కోట్ల పెట్టుబడులను ప్రకటించింది. అయితే అమెరికా, చైనా వెచ్చిస్తున్న నిధులతో పోలిస్తే ఇది చాలా స్వల్పం. మన మేధావులు విదేశీ కంపెనీలకు ఆకర్షితులవ్వడం, ఇక్కడ స్టార్టప్‌లకు సరిపడా భారీ వెంచర్ క్యాపిటల్ అందకపోవడం వల్ల సంచలన స్టార్టప్‌లు మన గడ్డ మీద పుట్టడం కష్టమవుతోంది. ప్రపంచానికి మేధస్సును ఎగుమతి చేస్తున్నాం కానీ, దాని ఫలితాలను మాత్రం దిగుమతి చేసుకుంటున్నాం అనే నిట్టూర్పులు అందుకే వినిపిస్తున్నాయి. కానీ భవిష్యత్ మాత్రం ఆశాజనంగా ఉంది. ఈ సదస్సులో ఆవిష్కరించిన భారత్‌జెన్ వంటి స్వదేశీ ఏఐ నమూనాలు ఆశలు చిగురింపజేస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ సర్వీస్ రంగంలో భారత్ ఎలాగైతే ప్రపంచాన్ని శాసించిందో, అదే స్థాయిలో ఏఐ ప్రోడక్ట్ డెవలప్‌మెంట్ రంగంలోనూ నిలదొక్కుకోవాలంటే, ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టి సారించి, ప్రతిభావంతులు ఇక్కడే ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# నులి పురుగుల నివారణతో చిన్నారుల అనారోగ్యానికి అడ్డుకట్ట వేద్దాం

**నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్ర సురక్షిత మార్గం.. చిన్నారులు, కిశోర బాలలు అల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా తీసుకోవాలి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: చిన్నారులు, కిశోర బాలల్లో రక్తహీనత, పోషకాల లోపాలకు కారణమైన నులి పురుగుల నివారించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అల్బెండజోల్ మాత్ర ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులకు పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా వినియోగించేలా పూర్తి పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య, విద్యాశాఖల ఆధ్వర్యంలో స్థానిక సివిఆర్ హైస్కూల్లో నిర్వహించిన నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్ని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. చిన్నారుల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ దెబ్బతీసే నులి పురుగులను నివారించేందుకు అల్బెండజోల్ మాత్ర సురక్షితమైన మార్గం అన్నారు. విద్యార్థుల విద్య మానసిక వికాసంపై ప్రతికూల ప్రభావం చూపే నులి పురుగులను కేవలం ఒకే అల్బెండజోల్ మాత్రతో నివారించ వచ్చనన్నారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించి అల్బెండజోల్ మాత్రను ఉచితంగా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అల్బెండజోల్ మాత్రను చిన్నారులు తప్పనిసరిగా వినియోగించడం ద్వారా పోషకాల లోపం, అలసట, బలహీనత వంటి సమస్యలను నివారించవచ్చున్నారు. ఒక ఏడాది నిండిన పిల్లల నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి చిన్నారి తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రలు చిన్నారులు వినియోగించేలా ఉపాధ్యాయులు బోదనేతర సిబ్బంది తల్లిదండ్రులు పూర్తి పర్యవేక్షణ చేయవలసి ఉందన్నారు. వివిధ కారణాల వల్ల మాత్ర తీసుకోని చిన్నారుల కొరకు ఈ నెల 24వ తేదీన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మాత్రలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దినచర్యలలో పరిశుభ్రమైన నీటిని తాగడం, ఎప్పటికప్పుడు చేతులను శుభ్రపరచుకోవడం వంటి ఆరోగ్య సూత్రాలను పాటించి నులిపురుగుల ఉత్పత్తిని నివారించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఎం సుహాసిని అల్బెండజోల్ మాత్రల ప్రయో జనాల గురించి విద్యార్థులకు వివరిస్తూ ఏడాదికి రెండుసార్లు పిల్లలు, కిశోర బాలలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పీహెచ్సీలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యాసంస్థలలో నులి పురుగుల నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర విద్యా సంస్థలలో విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత విద్యా ర్థులు తల్లిదండ్రులపై ఉందని డిఎం & హెచ్ ఓ సుహాసిని అన్నారు.

జిల్లా విద్యా శాఖ అధికారిణీ ఎల్. చంద్రకళ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో 916 ప్రభుత్వ పాఠశాలలు 508 ప్రైవేటు పాఠశాలలు 29 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 94 ప్రైవేటు జూనియర్ కళాశాలలు 15 ప్రైవేట్ సాంకేతిక విద్యా సంస్థలు 32 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు 12 ఇంజనీరింగ్ కళాశాలలు 1475 అంగన్వాడీ కేంద్రాలు ఇతర విద్యా సంస్థలతో కలిపి 3,125 విద్యా సంస్థల ద్వారా 5 లక్షల 6 వేల 200 మంది చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు చంద్రకళ తెలిపారు. కార్యక్రమంలో సీనియార్ మెడికల్ ఆఫీసర్ ఎస్ ఎస్. ఎ. యు డా. ఎం ఉషారాణి, జిల్లా విద్యా శాఖ అధికారిణి ఎల్. చంద్రకళ, సివిఆర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ ఐ. సుబ్రహ్మణ్యం, ఆర్బీఎస్కె ప్రోగ్రామ్ అధికారి డా. మాధవి, లబ్బీపేట యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డా. భార్గవి, ప్రోగ్రాం కన్సెల్టెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ సర్వే

**-కలెక్టర్ డీకే బాలాజీ**



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ అవనిగడ్డ నియోజకవర్గం లోని చల్లపల్లి మండలం మాజేరు, కోడూరు మండలం సాలెం పాలెం గ్రామాల్లో పర్యటించి రీ సర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా నోటీసులు ఇచ్చారా లేదా అని విచారించారు. అన్నిటికి రైతులు సానుకూలంగా సమాధానం చెప్పడంతో జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నానన్నారు. రైతులకు భూమిపైన వాస్తవంగా ఎంత భూమి ఉందో నిజనిర్ధారణ చేయుటకు రీ సర్వే కార్యక్రమంలో భాగంగా గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ముందుగా రైతులకు నోటీసులు ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. రైతులందరూ సానుకూల ధోరణితో స్పందించారని, మూడు రోజులు ముందుగానే నోటీసులు అందాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. నోటీసు అందిన తర్వాత రైతులందరూ వచ్చాక వారి సరిహద్దు పాయింట్లు చూపించాక చివరగా నిర్ధారిస్తామన్నారు.రెవెన్యూ సిబ్బందికి రికార్డుల పరంగా, భూమిపైన విస్తీర్ణంలో ఏమైనా తేడాలు ఉంటే ప్రభుత్వ నిబంధన మేరకు ఇరువురిని సమన్వయ పరచి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. రైతులందరికీ ఎవరికి ఇబ్బంది లేకుండా రీ సర్వే చేస్తున్నామన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో కొందరి భూములు 22- ఏ నిషేధిత జాబితాలో ఉంచడం వలన రిజిస్ట్రేషన్ లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి ఇప్పటికే తీసుకువెళ్లామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా ఉందని త్వరలో పరిష్కారం లభిస్తుందన్నారు.సాలెం పాలెం గ్రామంలో కృష్ణా నది కర్రకోడు లో కొంచెం తూములు వేసి నీరు నిలబడడం వలన ఉప్పు నీరంతా కూడా పంట పొలాలకు వచ్చి దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదనతో చెప్పారన్నారు. దీనిని పరిష్కరించడానికి అధికారులతో ఇదివరకే మాట్లాడామని వారు క్షేత్రస్థాయిలో ఎలా పరిష్కారం చేయాలో నివేదిక సమర్పించాలని ఆదేశించామన్నారు. ఆ నివేదిక వచ్చాక తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఒక సర్వే నెంబర్ లో ఎంతమంది అయినా ఉండవచ్చు అని ఒక సర్వే నెంబరు పూర్తయితే ఆ సర్వే నెంబర్ లో ఏమైనా ఫిర్యాదులు ఉంటే సంబంధిత రైతుల నుండి ఫిర్యాదులు, అభ్యంతరాలు తీసుకొని అందరి రైతులతో విచారించి వారి స్టేట్మెంట్లను రికార్డు చేసి స్పీకింగ్ ఉత్తర్వులను ఇవ్వాలని సూచించామన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సర్వే భూ రికార్డుల ఏడి లక్ష్మణ్ కోడూరు తహసీల్దారు కిరణ్మయి పలువురు వీఆర్వోలు, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళిక అమలు తో నూరుశాతం ఉతీర్ణత సాధించాలి

**- ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయండి..**
**- పదో తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం..:కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: పదో తరగతి పరీక్షలకు సంబంధించి వంద రోజుల ప్రణాళిక అమలుతో నూరు శాతం ఫలితాలను సాధించి ఉత్తీర్ణ త శాతంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచే యాలని, ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొని ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఉపాధ్యాయులకు సూచిం చారు. పదో తరగతి పరీక్షల సమయం ఆసన్నమవుతున్న తరుణంలో విద్యార్థుల విద్యా బోదనను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం స్థానిక సూర్యారావుపేటలోని శ్రీ కర్నాటి రామమోహనరావు నగర పాలక సంస్థ పాఠశాలను, పటమటలోని గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టు నగర పాలక ఉన్నత పాఠశాలను సందర్శించారు.జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించిన సమయంలో పదవ తరగతి విద్యార్థులకు రోజువారి స్లిప్ టెస్టును నిర్వహిస్తున్నారు. ఈ పరీక్ష ముగిశాక జిల్లా కలెక్టర్ విద్యార్థుల మేధా శక్తిని పరిశీలిస్తూ గణితం, సైన్స్, సోషల్ స్టడీస్ కు సంబంధించి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నుండి 11,200, ప్రైవేటు పాఠశా లల నుండి 16,000 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సన్నద్ధం అవుతున్నారన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరేందుకు లోతైన ఆలోచన చేయాల్సిన అవసరం ఉంద న్నారు. అప్పుడే ఆశించిన ఫలితాలు పొందగలుగుతారన్నారు. ఇష్టపడి నేర్చుకున్న విషయ పరిజ్ఞా నం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎంతోమంది ఉన్నత స్థానా ల కు ఎదిగారని అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టమైనా ఇష్టపడి చదివితే సబ్జెక్టు అంశాలు గుర్తుంటాయన్నారు. తమ పిల్లలు తమలా కష్టపడకుండా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సమా జంలో మంచి పేరు తెచ్చుకుని స్థిరపడాలనే ఆశతో ఎంతోమంది తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టు కున్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనని ఈ పరీక్ష పాస్ అయితే ఉన్నత చదువులు చదివేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిం చేందుకు కృషిచేయాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యా యులు అయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి వారికి అర్థమయ్యే రీతిలో బోధించి ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే పద్ధతి, ప్రశ్నకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాలను విద్యార్థులకు సూచించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్న కీలక సమయంలో ఉపాధ్యాయులు సెలవులు వినియోగించవద్దన్నారు. విద్యార్థులకు వచ్చిన ఫలితాలు ఉపాధ్యాయులపై తల్లిదండ్రులలో గౌరవం పెంపొందేందుకు దోహదపడతాయన్నారు. 10వ తరగతిఫలితాలలో జిల్లాను అగ్రగామిగ నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట డిఇవో ఎల్. చంద్రకళ, శ్రీ కర్నాటి రామమోహనరావు నగర పాలక సంస్థ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సూర్యప్రభ, గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్టు ప్రాధానోపాధ్యాయులు మురాల శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ ఆనవాళ్లు కనిపిస్తే కాల్ 1972

**- 29 అంశాలతో డ్రగ్స్‌పై దండయాత్ర**
**- విజయవంతంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు**
**- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దాం**
**- బాధితులకు పునరావాసం, నైపుణ్య శిక్షణపైనా ప్రత్యేక దృ**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషిచేద్దామని, ఎక్కడైనా డ్రగ్స్ ఆనవాళ్లు కనిపిస్తే 1972 ద్వారా సమాచారమివ్వాలని, ఈ నంబరుపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ సమన్వయం, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, డీఎల్ఎస్ఏ సెక్రటరీ కె.రామకృష్ణయ్య తదితరులు హాజరైన సమావేశంలో జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్‌స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై ఈగల్ ఆధ్వర్యంలో 133 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కళాశాలలు, ఉన్నతపాఠశాలలు, వివిధ ప్రాంతాల్లో వీటిని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో గుర్తించిన 150 హాట్‌స్పాట్ ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. గతేడాది ఈగల్ ఆధ్వర్యంలో 27 కేసులకు సంబంధించి 71 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారికి డీ అడిక్షన్ కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్‌తో పాటు డిటాక్సిఫికేషన్ చేసిన అనంతరం సరికొత్త జీవితాన్ని ప్రారంభించేలా నైపుణ్య శిక్షణ వంటివాటిపై దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యాన్ని కూడా తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లోనూ ఈగల్ క్లబ్స్ క్రియాశీలంగా పనిచేసేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**అందుబాటులో ప్రత్యేక వెబ్‌సైట్: సీపీ రాజశేఖరబాబు**

జిల్లాలో డ్రగ్స్‌పై దండయాత్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని.. 34 డే యాంటీ డ్రగ్స్ సైకిల్ ర్యాలీలు కూడా జరుగుతున్నాయని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. https://events.ntrpolice.in/ వెబ్‌సైటు కూడా అందుబాటులో ఉందని, ప్రతిఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకొని, ప్లెడ్జ్ తీసుకోవాలని సూచించారు. పిట్ ఎన్‌డీపీఎస్ చట్టాన్ని పటిష్టంగా అమలుచేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు తెలిపారు. కార్యక్రమంలో సే నో టు డ్రగ్స్, డ్రగ్స్ వద్దు .. స్కిల్స్ ముద్దు, ఈగల్ టోల్‌ఫ్రీ నంబరు 1972 ,ఈగల్ క్లబ్స్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, కేజీవీ సరిత, బి.లక్ష్మీనారాయణ, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి వాడ్రేవు కామరాజు, ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, డి.నాగార్జున, ఎం.వీరాంజనేయులు, సమన్వయ శాఖల అధికారులతో పాటు ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, నవజీవన్ బాల్ భవన్, ఆకర్ష ఫౌండేషన్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు హాజరయ్యారు.



# డ్రగ్స్‌పై పోరులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం భేష్

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: డ్రగ్స్‌కు వ్యతిరేకంగా చేస్తున్న పోరులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ప్రశంసనీయమని.. ఆయా సంస్థల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం నగరంలోని సూర్యారావుపేటలో గల ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలోని సిమ్స్ కౌన్సిలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలకు అలవాటుపడిన వారిని ఆ ఉచ్చు నుంచి బయటపడేలా చేసేందుకు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న చికిత్సా పద్ధతులు, కౌన్సిలింగ్ విధానాలను స్వయంగా పరిశీలించారు. శరీరంలో మాదకద్రవ్యాల అవశేషాలను గుర్తించేందుకు వీలుగా అందుబాటులో ఉన్న అధునాతన పరీక్షా పరికరాలను, కిట్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం ఈ కేంద్రానికి వస్తున్న వివిధ రకాల కేసులు, ఆయా వ్యక్తుల ప్రస్తుత పరిస్థితిని ఫౌండేషన్ ఛైర్మన్, సైకాలజిస్టు డా. జి.శంకరరావు వివరించారు. తీవ్రమైన వ్యసనంలో ఉన్నవారిని కూడా సరైన కౌన్సిలింగ్ ద్వారా తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారి యువత భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకారి అని.. దీన్ని తుదముట్టించేందుకు ప్రభుత్వ యంత్రాంగానికి అండగా నిలుస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో సైకాలజిస్టులు డా. టీఎస్ రావ్, నవితాశ్రీ పాల్గొన్నారు.

# చిన్ననాటి నుంచే ఆరోగ్య పథంలో పయనించాలి

**- జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: విద్యార్థి దశ నుండే ఆరోగ్య సూత్రాలను పాటించటం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన సాధ్యపడుతుందని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెనుగంచిప్రోలు జడ్పి హైస్కూల్ లో విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి 1 - 19 సంవత్సరాల వయసున్న పిల్లలకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. చిన్నారుల్లో రక్తహీనత, పోషకాల లోపాలకు కారణమైన నులి పురుగులను నివారించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అల్బెండజోల్ మాత్ర ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చిన్నారులు కూడా శుభ్రతకు సంబంధించి మంచి ఆలవాట్లను పెంపొందించుకోవాలన్నారు. భోజనానికి ముందు, తరువాత, అడుకున్న తరువాత చేతులను బాగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. శరీరంలో నులిపురుగులు ఉండటం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, అందువల్ల జాగ్రత్తగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ అన్నారు.

# జిల్లాలో ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: జిల్లాలో ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత లక్ష్యం మేరకు వచ్చే మార్చి నెల 15వ తేదీలోగా వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి క్షేత్రాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉపాధి హామీ పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 108.44 కోట్ల రూపాయల మేరకు ఉపాధి హామీ పనులు చేపట్టవలసి ఉండగా ఇప్పటివరకు 47 కోట్ల రూపాయల మేరకు పురోగతి సాధించారన్నారు. అందులో 43 శాతం మేరకు బిల్లులను చెల్లింపు కోసం అప్లోడ్ చేశారన్నారు.మిగిలిన 61 కోట్ల రూపాయల పనులను ఎట్టి పరిస్థితుల్లోనైనా మార్చి 15వ తేదీ లోగా పూర్తి చేసి అందుకు సంబంధించిన బిల్లులను అప్లోడ్ చేయాలన్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు మురిగిపోకుండా సకాలంలో సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్సోడ్వామా పిడి కే శివప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, పలువురు ఏపీవోలు డి ఈఈ లు, , ఏఈ లు పాల్గొన్నారు.



## జీలుగుమిల్లి ఆటో యూనియన్ అధ్యక్షులుగా దేవుడి శ్రీను ఏకగ్రీవం



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి లో ప్రశాంత వాతావరణంలో ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహణ ఓటింగ్ ప్రక్రియ పూర్తి జీలుగుమిల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా దేవుడు శ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీగా కేసుబోయిన సత్యనారాయణ విజయం. విజేతలకు ఆటో డ్రైవర్ల శుభాకాంక్షలు తెలిపారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తామని నూతన నాయకత్వం హామీ ఇచ్చారు. యూనియన్ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ముక్తకంఠంతో చెప్పారు.

## మానవతా శాఖ తడికలపూడి శాఖ ఆధ్వర్యంలో పిల్లలకు కళ్ళజోళ్ళు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

మానవతా శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టామని స్కూలు పిల్లలకు దృష్టిలోపం ఉన్నవారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. కామవరపుకోట మండలం తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ నందు మానవతా తడికలపూడి శాఖ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన" ఐ" క్యాంపు దృష్టి దోషములు కంటి చూపు మసక దూరపు సూపు దగ్గర చూపు సరిగ్గా కనిపించిన వారికి 57 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు ప్రధానోపాధ్యాయులు సర్వేశ్వరరావు అధ్యక్షతన ముఖ్యఅతిథిగా రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు పాల్గొని అందరికీ పంపిణీ చేశారు. విద్యార్థి విద్యార్థులు అందరూ కూడా తప్పక కళ్ళజోళ్ళు ధరించాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సూచించారు. మంచి కార్యక్రమం నిర్వహించిన తడికలపూడి శాఖ వారికి రాష్ట్ర శాఖ తరపున అభినందనలు తెలియజేశారు. మానవతా శాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపన్నులకు వాకర్స్ క్లబ్, పాలకొల్లు సహాయం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన ఆనందం ఉన్నదని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. మంగళవారం ఉదయం కొత్త కుళాయి చెరువు వద్ద సభ్యులతో కలిసి క్లబ్ తరపున పలువురికి సహాయం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, సలాది రామచంద్రరావు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, సభ్యులు కటారి నాగేంద్ర కుమార్, చామా శ్రీనివాసరావు, మానెం ధనుంజయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యలమంచిలి మండలం చింతదిబ్బకు చెందిన పేద వికలాంగుడు చెవ్వేటి ఆనందరావుకు తన భార్య వైద్యం నిమిత్తం 7 వేలు ఆర్థిక సహాయం అందించడం తో పాటు పాలకొల్లు పట్టణానికి చెందిన ఓలిపల్లి అప్పారావుకు 4 వేల విలువైన డైపర్స్, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వెలిగెట్ల లక్ష్మణరావు, షేక్ గయాసుద్దీన్ కుటుంబాలకు 8 వేల రూపాయల నిత్యావసరాలు అందించారు.

## రజక ఆత్మీయ సభను విజయవంతం చేయండి



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం రజక సంఘ నాయకులతో కలిసి మాజీ ఎంఎల్సీ దువ్వారపు రామారావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసిన ఏకైక రాజకీయ శక్తి తెలుగుదేశం పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. "తెలుగుదేశమే బీసీలు – బీసీలే తెలుగుదేశం" అనే నినాదం కేవలం మాట కాదని, గతంలో బీసీలకు ఇచ్చిన రాజకీయ ప్రాతినిధ్యం, కార్పొరేషన్లు, రుణాలు, ఉపాధి అవకాశాలు దీనికి నిదర్శనమని వివరించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో బీసీ వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రచారం చేసినా, వాస్తవంగా బీసీల ఆర్థిక–సామాజిక స్థితి మరింత దెబ్బతిందన్నారు. అనేక వృత్తిదారులు ఉపాధి కోల్పోయారని, సంప్రదాయ వృత్తులు నిలిచిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 22 నుంచి నూజివీడులో నిర్వహించనున్న రజక ఆత్మీయ సభ ఎంతో కీలకమని తెలిపారు. బీసీ సామాజిక వర్గాల ఐక్యత కోసం, వారి హక్కుల సాధన కోసం ఈ సభ వేదిక అవుతుందని అన్నారు. జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో బీసీ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు కూడా సంకేతాలు ఇచ్చారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమం లో రవికి ఆత్మీయ నిర్వాహక కన్వీనర్ పగడాల సాంబశివరావు, ఉభయ గోదావరి జిల్లా రజక సంఘం అధ్యక్షులు సి హెచ్ కట్లయ్య, కొండపల్లి రవి, యలమంచిలి నాగశేషు పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవలే పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి, తొలి సభ్యత్వాన్ని స్వయంగా స్వీకరించడం గర్వకారణమన్నారు. పార్టీ అభివృద్ధి, బలోపేతం లక్ష్యంగా ప్రతి కార్యకర్త, అభిమాని ముందుకు రావాలని ఆయన కోరారు.

**క్రియాశీలక సభ్యత్వం – భరోసా, భద్రత**

పార్టీలో కట్టుబడి పనిచేస్తూ ఏదైనా అనుకోని ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించిన పక్షంలో, పార్టీ తరఫున రూ.5 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం రూ.500 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవచ్చని చెప్పారు. గతంలో సభ్యత్వం తీసుకున్న వారు కూడా రీన్యువల్ చేసుకోవాలని సూచించారు.

**మూడు విభాగాలుగా సభ్యత్వ ప్రక్రియ**

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మూడు విభాగాలుగా రూపొందించినట్లు తెలిపారు.

1. ఉద్యమి:

పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేందుకు



ముందుకొచ్చి సభ్యత్వం స్వీకరించే వారు.

2. సాధక్:

పార్టీ పోరాటానికి బలం చేకూర్చేలా కొత్తవారిని ప్రేరేపించి, నవతరాన్ని పార్టీలోకి ఆహ్వానిస్తూ సభ్యత్వాలు నమోదు చేయించేవారు.

3. ప్రదాత:

పార్టీకి ఆర్థిక, సాంకేతిక లేదా మేధోపరమైన సహకారం అందిస్తూ పరోక్షంగా బలోపేతానికి కృషి చేసే వారు.

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు సామాజిక న్యాయం, పారదర్శక పాలన, యువతకు అవకాశాల కల్పనపై నిలబడి ఉన్నాయని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించి రాష్ట్రంలో జనసేనను మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల ప్రెసిడెంట్ తోట రవి, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, నూకల శ్రీనివాస్, శివకుమార్, వంశీ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయం

### ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ఏసుక్రీస్తు ప్రేమ దయ గుణాలు ప్రజలందరి జీవితాలకు మార్గదర్శకమని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక 4వ డివిజన్ నాగేంద్ర కాలనీలో క్రిస్టియన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బిషప్ డా.జి.సుభద్ర రావు,జి.విజయ సారధ్యంలో గిద్యోను ప్రార్ధన మందిరం ప్రతిష్ట ఆరాధన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిషప్ డా. సుభద్ర రావు,జి. విజయ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా ఆర్.సి.ఎమ్. వికార్ జనరల్, ఏలూరు డయాసిస్ రెవ.డా.పి.బాల,ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ నేషనల్ జనరల్ సెక్రటరీ, విస్ అవర్ నేటివ్స్ డైరెక్టర్ రెవ.డా.పి. జీవన్ కుమార్, హోటల్ గ్రాండ్ ఆర్య అధినేత, జనసేన సీనియర్ నాయకులు రాఘవయ్య చౌదరి హాజరయ్యారు. తొలుత వారికి సంఘస్తులు, మతపెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలో రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ అనురాగాలు, ప్రజల మనుగడ జీవన సైదులు మార్చేశాయని చెప్పారు. ప్రజలందరికీ క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. ప్రజల కొరకు యేసు ప్రభువు ప్రాణ త్యాగం చేశారని, ప్రపంచ దేశాలు అన్ని కూడా ప్రియమైన క్రీస్తును అనుకరిస్తున్నాయన్నారు. క్రైస్తవ సోదరులు జీసస్ ని పూర్తిగా తీసుకొని మానవుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు తోడ్పాటుని అందించాలన్నారు. క్రీస్తు మార్గంలో క్రైస్తవ సంస్థలు ఎన్నో ఉచితంగా విద్య వైద్య సామాజిక సేవలు అందిస్తున్నాయని వివరించారు.

కులవర్గ భేదాలు లేకుండా క్రైస్తవులు మెలగడం సంతోషదాయకమన్నారు. పలువురు సంఘస్తులు క్రైస్తవ గీతాలను పాడి అలరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ వేడుకలను సంఘస్తులు మత పెద్దలు సహకారంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం బిషప్ డా.జి. సుభద్రా రావు ని పలువురు దైవజనులు, సంఘస్తులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవ.జి.ఆశీర్వాదం, రెవ. కోటి జై సింగ్, రెవ. జి. సాల్మన్ రాజు, రెవ.ఎస్.ప్రభుదాస్, రెవ. ఎమ్.ప్రభుదాస్, భారీ సంఖ్యలో గిద్యోను ప్రార్ధన మందిర సంఘ పెద్దలు విశ్వాసులు, ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ మరియు గ్రేస్ ప్రేయర్ సేవకులు, క్రైస్తవ సోదరులు,సంఘ కాపరులు, దైవజనులు,మత పెద్దలు పాల్గొన్నారు.

### జాతీయ నులిపురుగుల దినోత్సవం

# పురస్కరించుకొని తడికలపూడిలో మందులు పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

జాతీయన నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా తడికలపూడి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో మరియు సిఎస్ఐ స్కూలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ నందు ఆల్బెండ జోల్ 400 టాబ్లెట్లను అందజేశారు. అంగన్వాడి కేంద్రం పిల్లలకు సిఎస్ఐ ఎలిమెంటరీ స్కూల్ పిల్లలకు తడికలపూడి హై స్కూల్ ఈ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. భోజనం అనంతరం నమిలి మింగాలని విద్యార్థిని విద్యార్థులకు హాస్పటల్ తగు చూసింది అందించారు.



అంతేకాకుండా ప్రతిరోజు కూడా విద్యార్థిని విద్యార్థులు యొక్క అంగన్వాడి పిల్లలు ప్రతిరోజు తమ చేతులను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతిరోజు సబ్బుతో కానీ హ్యాండ్ రైటింగ్ తో కానీ చేతులను పరిశుభ్రంగా ఉండాలన్నారు. నులిపురుగులు వల్ల కలిగే నష్టాల గురించి స్కూల్ పిల్లలకు తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వివరించారు.

ఈ కార్యక్రమంలో టి అరుణ, సుమలత ధనలక్ష్మి లూర్దు మరి యమ్మ హై స్కూల్ టీచర్ అంగన్వాడీ టీచర్స్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనకి-కూటమి పాలనకి తేడా స్పష్టంగా కనిపిస్తోంది

### పాలూరి సత్యానందం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని ప్రజలు కళ్లారా చూస్తున్నారని పాలూరి సత్యానందం పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడైన ఆయన మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వ వైఖరిని, ప్రస్తుత ప్రభుత్వ చర్యలను పోల్చారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రజలు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు జరగలేదని విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుంతల రహదారుల కారణంగా నిత్య ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేసినా సరైన స్పందన లభించలేదని ఆరోపించారు.

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు. "పల్లె రోడ్లకు పండగొచ్చిందని, గుంతలకు చెక్ పెట్టామని, వేల కోట్ల రూపాయలతో రోడ్ల పునర్నిర్మాణం చేపట్టాం" అని ఆయన అన్నారు. తాజా బడ్జెట్‌లో రోడ్ల అభివృద్ధి కోసం రూ.3,237 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా గుంతల రహిత రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పనులపై దృష్టి సారించడంతో పట్టణాలు, పల్లెల్లో రహదారుల పరిస్థితి గణనీయంగా మెరుగుపడుతోందని పాలూరి పేర్కొన్నారు.

# నులిపురుగులు నివారణ మాత్రలు ప్రతి విద్యార్థి వేసుకోవాలి

### డి పి ఎం ఓ ధనలక్ష్మి.



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా డీపీఎంఓ డాక్టర్ ధనలక్ష్మి పరిశీలించారు ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆల్బెండజోళ్ళు మాత్రలు వేసుకోవాలని వీటి వలన రక్తహీనత ఇతర అనారోగ్య సమస్యలు నివారించబడతాయని అలాగే ప్రతి విద్యార్థి హ్యాండ్ వాష్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ పి హెచ్ సి పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు. ప్రాథమిక పాఠశాలల్లో. హైస్కూలు మరియు ప్రైవేటు స్కూల్లో 6328 మందికి మాత్రలు వేయవలసి ఉండగా 6,229 మందికి మాత్రలు 98% పంపిణీ చేయడం జరిగిందని. మిగిలిన వారికి 24వ తేదీన మాఫ్ అఫ్ కార్యక్రమంలో వేయుట జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఆర్. వి ఎస్ గంగాధర్ శర్మ. గుమ్మళ్ళ వీరస్వామి. లంకలకోడేరు సొసైటీ అధ్యక్షులు పి. సత్యనారాయణ రాజు. నెక్కంటి ఆదినారాయణ. ఎంపీటీసీ ఆకుల ధనలక్ష్మి. ఆకుల సోమశేఖర్. చింతపర్రు సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు. వి మల్లికార్జున రావు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్. హెల్త్ సూపర్వైజర్ ఎస్.కె అమలేశ్వర రావు ప్రధానోపాధ్యాయులు జి.జనార్దన్ రావు. డి శ్రీనివాసు. మరియు ఉపాధ్యాయులు. ఏఎన్ఎంలు. ఎం ఎల్ హెచ్ పి లు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## హైస్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

మండల పరిధిలో గల గౌరీదేవిపేట జిల్లాపరిషత్ హైస్కూల్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వైస్ ఎంపీపీ విద్యార్థినీ విద్యార్థులకు నులిపురుగుల నివారణకు సంబంధించిన టాబ్లెట్లు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థులు దినచర్యలో భాగంగా కాళ్ళ



చేతులు శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన ఆహారం తినటం,మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. డాక్టర్ శ్రీదేవి విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో శుభ్రంగా ఉండాల్సిన పద్ధతులు శుభ్రంగా లేకపోతే జరిగే నష్టాలు వీడియో ద్వారా విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ వి లక్ష్మి , సచివాలయం ఏఎన్ఎం, పాటశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నులులను నులిమేద్దాం - చిన్నారుల ఆరోగ్యానికి సమిష్టి అడుగు

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక వైద్యశాలల్లో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమం అనంతరం వైద్యులు జగన్‌మోహన్, సునంద, మంజులాదేవి మాట్లాడుతూ 2026 సంవత్సరానికి సంబంధించిన తొలి దశ మాత్రలను మంగళవారం తమ వైద్యశాలల పరిధిలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ–విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని సమన్వయంతో కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. మొత్తం 27 అంగన్‌వాడీ కేంద్రాలు, 22 ప్రభుత్వ పాఠశాలలు, 8 ప్రైవేట్ పాఠశాలలు, 1 ప్రభుత్వ కళాశాల, 2 ప్రైవేట్ కళాశాలల్లోని పిల్లలు, యువత కలిపి 7,654 మందికి నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అధికారుల పర్యవేక్షణలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పిల్లల్లో నులి పురుగులు ప్రధానంగా అపరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, చేతులు కడుక్కోకుండా తినడం, కలుషిత నీరు తాగడం, చెప్పులు లేకుండా తిరగడం వంటి కారణాల వల్ల ఏర్పడతాయని తెలిపారు. వీటి ప్రభావంతో రక్తహీనత, బలహీనత, పొత్తికడుపు నొప్పులు, ఎదుగుదల లోపం, చదువుపై ప్రతికూల ప్రభావం వంటి సమస్యలు వస్తాయని వివరించారు. నివారణకు చేతులు సబ్బుతో తరచూ కడుక్కోవడం, శుభ్రమైన నీటినే తాగడం, ఆహారాన్ని బాగా కడిగి వండుకుని తినడం, మరుగుదొడ్ల వినియోగం తప్పనిసరి చేయడం, చెప్పులు ధరించడం ఎంతో



అవసరమన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న నులి నివారణ మాత్రలను తప్పకుండా తీసుకుంటే పిల్లల ఆరోగ్యం మెరుగుపడి శక్తివంతమైన భవిష్యత్తుకు బాటలు పడతాయని సూచించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని వైద్యులు కోరారు.

## ఖరీదైన వైద్య సేవలను ఉచితంగా అందించిన మానవత



ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

విద్య వైద్య సేవలు ప్రజలకు ఉచితంగా అందించటమే తాళ్ల పూడి మానవత స్వచ్ఛంద సేవా సంఘం పని చేస్తుందని తాళ్ల పూడి మండల మానవత చైర్మన్ సింహాద్రి జనార్దన్, సంఘ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ లు పేర్కొన్నారు. మానవత సంఘ ఆద్వర్యంలో అన్నదేవరపేట అబ్దుల్ కలాం స్కూల్ నందు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని అల్లూరి విక్రమాదిత్య, సింహాద్రి జనార్దనరావు ప్రారంభించారు. ఎంతో ఖరీదైన వైద్య పరీక్షలును ఉచితంగా పొందే అవకాశం కల్పించటంతో అనేక ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు పొందారు. ఏలూరు ఆశ్రమం నుండి మొబైల్ వెహికల్ లో ఈసీజీ, అబ్డోమిన్ స్కానింగ్, కంటి, పంటి వైద్య శిబిరాలు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైడిమట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం, దాత పోసిన నాగార్జున, సెక్రటరీ సనపల రాజశేఖర్, ట్రెజరర్ అప్పన హనుమంతరావు, శాంతిరాలి కన్వీనర్ గద్దం సాయిబాబా, ఈసీ మెంబర్లు ఇంజరపు అబ్బులు, తలారి రామ్మోహన్ రావు, తైలం పోష రావు, మాధవర రామచంద్రం, పెమ్మాడి దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రెటరీ అడ్వైజరీ బోర్డ్ అంకం సురేష్, మిగతా మానవతా సభ్యులు బాధ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చిన ఏపీజే అబ్దుల్ కలాం స్కూల్ యాజమాన్యం డి స్వామి ఉదయ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో ఎంపీడీవో ఏ.రాజు



ప్రజాభూమిప్రతినిధి - కొత్తపేట

డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గ, అలమూరు ఆరోగ్యవంతమైన బాల్యమే దేశానికి బలమని, పిల్లల పెరుగుదలకు ఆటంకంగా మారే నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఏ. రాజు తెలిపారు. మంగళవారం ఆలమూరు మండలంలోని కొత్తూరు హైస్కూల్లో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ అప్పాజీ, మాట్లాడుతూ పాఠశాల వయస్సు పిల్లల్లో రక్తహీనతను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగకరమని, ప్రతి విద్యార్థి తప్పకుండా ఈ మాత్రలు తీసుకునేలా ఉపాధ్యాయులు జాగ్రత్త వహించాలని సూచించారు. వైద్యులు సాయి కిషోర్, భాగ్యశ్రీలు నులిపురుగుల వల్ల పిల్లలకు రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక బలహీనత వంటి సమస్యలు కలుగుతాయని వివరించి, 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ వయస్సును బట్టి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే నులిపురుగుల నివారణకు భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం, గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించడం, శుభ్రమైన తాగునీరు వినియోగించడం, పండ్లు కూరగాయలు శుభ్రంగా కడగడం, ఆహారంపై మూతలు పెట్టడం, బయట తిరిగేటప్పుడు చెప్పులు ధరించడం, బహిరంగ మల విసర్జన మానుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నాడు కుటుంబ నియంత్రణ బారిన పడ్డ హిందువులు

- నేడు ఆలస్యంగా హిందూ యువత వివాహాలు
- క్షీణిస్తున్న హిందూ జనాభా, పెరుగుతున్న వృద్ధ వృద్ధ జనాభా
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రంగంలోకి దిగాలి



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో పెట్టిన కుటుంబ నియంత్రణ నిబంధనలు కేవలం హిందువులే పాటించడంతో అప్పుడు చేసిన చేసిన పెద్ద తప్పిదమే ఇప్పుడు దేశానికి హిందూ జనాభా తగ్గిపోయే ప్రమాదం ఏర్పడింది. ఒకరు లేక ఇద్దరు అనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలు హిందూ కుటుంబాలు మాత్రమే పాటించడంతో ఆ దెబ్బ నేడు హిందూ జనాభాపై తీవ్ర ప్రభావం చూపి హిందూ జనాభా బాగా తగ్గిపోవడానికి పెద్ద కారణమైంది.

**నేడు ఆలస్యంగా హిందు యువత వివాహాలు:** గత దశాబ్ద కాలంగా హిందూ యువత వివాహాలు 30 సంవత్సరాలు పైబడిన తర్వాత చేసుకోవడంతో హిందూ జనాభా తీవ్రంగా క్షీణిస్తోందని గణంకాలు చెబుతున్నాయి. పూర్వకాలంలో హిందు యువతికి 18, యువకులకు 21 వయసు నిర్ణయించి ఆ విధంగా వివాహాలు చేసేవారు. ఆరోగ్యకరమైన పిల్లలు కూడా పుట్టేవారు. హిందూ జనాభా బాగా వృద్ధి చెందేది. ప్రస్తుతం పెద్దపెద్ద ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆలోచన మారడంతో హిందూ యువతీ యువకులకు 30 నుంచి 35 ఏళ్ళు పైబడినప్పటికీ పెళ్లిళ్లు చేసుకోవడం లేదు. దీనికి పెద్దల అంగీకారం కూడా తోడైంది. దీంతో ఒక వైపు గతంలో కుటుంబ నియంత్రణ, ఇప్పుడు మళ్లీ ఆలస్యంగా వివాహాలు ఈ రెండు కారణాలతో హిందూ యువతీ యువకుల పెళ్లిళ్లు బాగా ఆలస్యం అయిపోతున్నాయి. పిల్లలు కూడా అనారోగ్యంగా పుడుతున్నారు. కొందరైతే మొత్తం పెళ్లిళ్లు కూడా చేసుకోకుండా ప్రతి ఊరిలోనూ పదులు వందల సంఖ్యలోయువతి, యువకులు కనిపిస్తున్నారు. ఫలితంగా హిందూ జనాభా తగ్గిపోతుంది. ఈ కారణాలతోనే యువత తగ్గిపోయి వృద్ధుల జనాభా చైనా, జపాన్ మాదిరిగా పెరిగి పోతుంది.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి:** హిందూదేశంగా పేరెందున భారతదేశంలో హిందూ జనాభాను పెంచాల్సిన తక్షణ బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉందని పలువురు పెద్దలు అంటున్నారు. పూర్వకాలం మాదిరిగా 18-21 వయసుల లో పెళ్లిళ్లు చేసుకునే వారికి ప్రభుత్వ రాయతీలు, ఉపాధి, ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలి.. దీన్ని నిర్లక్ష్యం చేసిన వారికి ప్రభుత్వ రాయితీలు అన్ని నిలుపుదల చేయాలి అని పలువురు పెద్దలు సైతం సైతం సూచిస్తున్నారు. కావున యుద్ధప్రాధిపతిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హిందూ జనాభా పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ఆ సామాజిక వర్గ పెద్దలు కోరుతున్నారు.

## నులిపురుగుల వల్ల పిల్లల ఆరోగ్యం క్షీణిస్తుంది



ప్రజాభూమి - వి.ఆర్.పురం

కడుపులో నులిపురుగుల వల్ల పిల్లల ఆరోగ్యం క్షీణిస్తాదని, పిల్లల ఆరోగ్యానికి హానికరం అని రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు నిలుఫర్ అన్నారు. రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోని డాక్టర్ నిలు ఫర్ ఆధ్వర్యంలో మంగళవారం అన్ని సచివాలయాలా పరిధిలో వున్నా అన్ని గ్రామాలలో ఉన్నటు వంటి పాఠశాలలు, కాలేజీలు మరియు అంగనవాడి సెంటర్ లో వున్నా పిల్లలకు (జాతీయ నులిపురుగులు నివారణ దినోత్సవం ) అల్బిందాజోల్ మాత్రలను మింగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యురాలు మాట్లాడుతూ 1నుండి 2 సంవత్సరాలు పిల్లలకు అల్బండాజోలు మాత్ర టాబ్లెట్ అర ముక్క వెయ్యాలి, అలాగే 2నుండి 19సంవత్సరాలు పిల్లలకు పూర్తి మాత్ర వేయాలనీ, ఈ మాత్రను కొద్దీ చెపు చెప్పరించి నమ్మాలి నీళ్లతో మింగాలనీ, మల మూత్రం విషర్జన బయట ప్రాంతంలో చేయకూడదనీ, మరుగు దొడ్లను వాడుకోవాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలనీ అన్నారు. పిల్లలు ఆటలు ఆడుకున్న తరువాత సబ్బుతో చేతులను కడుక్కోవాలని, బయటకు వెళ్ళేటప్పుడు చెప్పులు దరించాలనీ, చెప్పులు వేసుకోకపోతే శర్మం ద్వారా, మన గోర్లు లో వున్నా మట్టి ద్వారా మన శరీరంలో ప్రవే శించి, మనం తిన్న ఆహారంని ఇవి తినేసి మనకు కడుపులో నొప్పి, వాంతులు, విరోచనాలు, నీరసం వంటి లక్షణాలు వస్తాయని, కావున పిల్లలందరూ 6నెలలుకు ఒక్కసారి ఈ ఎన్ డి డి ప్రోగ్రామ్ ఫిబ్రవరి లో మరియు ఆగస్టు నెలలో ఉంటుందనీ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఏ లు మహేశ్వరీ, శశికల, లక్ష్మి, పార్వతి, హెల్త్ అసిస్టెంట్స్, శ్రీనివాస్, రాత్తయ్య, సతీష్ సత్యనారాయణ, ఏంఎల్ హెచ్పి లు పోషి, మంగ, పవన్, అనూష, ఆశలు లు, టీచర్స్, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సేవకు మారుపేరు జై బి సైన్యం



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

వారంతా రోజువారి చిరు వ్యాపారులు పళ్ళ దుకాణాలు ద్వారా వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తారు. అయితే వారిలో సామాజిక సేవ చేయాలని కాంక్ష ప్రారంభమైంది. ఒక వ్యాపారి పుట్టినరోజున మొదలుపెట్టిన సేవ కార్యక్రమం రోజురోజుకీ విస్తరిస్తోంది. వారంలో ఏదో సందర్భంలో కష్టాల్లో ఉన్న ప్రజలకు మేము న్నామనే భరోసాని కల్పిస్తూ జై బి సైన్యం వారికి అవసరమైన సౌకర్యాలను తీరుస్తోంది. ఇలా అమలాపురం చుట్టుపక్కల పలు గ్రామాల్లో గత ఆరు నెలలుగా వారు తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. మంగళవారం కొంకాపల్లి గ్రామంలో 6 నిరుపేద కుటుంబాలకి వారు సహాయాన్ని అందించారు నెల రోజులకు సరిపడే కిరాణా కూరలు ఫ్రూట్స్ అందజేశారు. ఇలా అనేక గ్రామాల్లో సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్న జవ్వాది బాబు, తుల రాంబాబు. రంగ రెడ్డి సూరిబాబు. రెడ్డి రాజు గవరసాయి నమ్మిన దుర్గారావుతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న వారిని పలువురు అభినందిస్తున్నారు.

## జెఈఈ సెషన్ -1 ఫలితాల్లో మోడరన్ విజయభేరి





ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

సోమవారం ప్రకటించిన ప్రతిష్టాత్మక జెఈఈ సెషన్ -1 ఫలితాల్లో మోడరన్ జి.ఆర్.సి. జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించి జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ తమ విద్యార్థి పి.వి. వి. ఎస్. ఎస్. ఎస్. సంజన 97.5 పర్సంటైల్ సాధించి బడ్జెట్ కాలేజీల పరిధిలో డిస్టిక్ టాపర్ గా నిలిచినట్లు పేర్కొన్నారు. అలాగే బి. సాయి శ్రీకర్ 93.71,జి. పూజిత 89.77,ఎ. మనోజ్ 84.28,కె. జిష్ణు 82.67,పి. ఆషిక్ జాషువా 82.85,జి. హర మణికంఠ 81.84,టి. రమ్య శ్రీ 81.69,ఎన్. భీమశంకర్ కౌశిక్ 81.61, ఎం. మౌనిక 81.06,ఎ. వెంకటలక్ష్మి 80.03, ఎ.వి.వి డి.సాయి సుజి 79.95,కె.శశి శ్రీ ప్రియ 77.58,పి. మేఘన సాయి శ్రీ 77.12, సి. హెచ్. భాగ్యశ్రీ 77.08, కె. హేమసత్య సాయి, 76.35,బి. కీర్తన 76.0, బి. సంధ్య 74.89,ఎం. గీతిక 71.0 పర్సంటైల్ సాధించి జెఈఈ అడ్వాన్స్ కి అర్హత సాధించి, సరికొత్త టౌన్ రికార్డ్ సృష్టించారని పేర్కొన్నారు. సింగిల్ బ్రాంచ్‌లోనే తమకు అత్యుత్తమ ఫలితాలు దక్కాయని రావు హర్షం వ్యక్తం చేసారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన తమ విద్యార్థులుజాతీయస్థాయిలో రాణించడం తమకు మరింత స్ఫూర్తి ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళిక, సుదీర్ఘ అనుభవం కలిగిన తమ ఫ్యాకల్టీ ద్వారా ఈ విజయం సాధ్యమైందన్నారు. అనంతరం జెఈఈ టాపర్ సంజన మాట్లాడుతూ తాను టెన్త్ వరకు హాసన్ బాద ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివానని, ప్రస్తుతం మోడరన్ జూనియర్ కాలేజీలో జెఈఈ సెక్షన్ నందు ఇంటర్మీడియట్ చదువుతున్నానని తెలిపింది.మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి.వి రావు ప్రోత్సాహం, కాలేజీలో జెఈఈ స్టాఫ్ అందించిన అత్యుత్తమ బోధన తన విజయానికి కారణమని సంజన స్పష్టం చేసింది.ఈ సందర్భంగా సంజనతో పాటు మిగతా మోడరన్ జెఈఈ ర్యాంకర్లను అధినేత జి. వి.రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, జెఈఈ స్టాఫ్ అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఢీ అంటే ఢీ ఏ మోడరన్ జెఈఈ ఛాంపియన్స్ కబడ్డీ కార్యక్రమం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్స్ ఎ. రమాదేవి, ఆర్.ఉమాదేవి,కె. సాయిరాం చౌదరి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, హైస్కూల్ హెచ్. ఎం. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలకు నులుపురుగు మాత్రలు మింగించిన అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా రామచంద్రపురం బాలికల హై స్కూల్ నందు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి .వి. వి సత్య నారాయణ స్కూల్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించారు. వెల్ల గ్రామ హై స్కూల్ నందు గ్రామ సర్పంచ్ వీరబోయిన సూరిబాబు గ్రామ పెద్దలు వీరభద్ర రావు మాత్రలు మ్రింగించారు. ఈసందర్భంగా డాక్టర్ బి వి వి సత్యనారాయణ మాట్లాడుతూ నులిపురుగుల వలన పిల్లలలో రక్తహీనత, ఆకలి ముందగించడం, కడుపునొప్పి వస్తుందని, వీటికి నివారణకు గాను ఈ మాత్రలను అంగన్వాడి సెంటర్లలోనూ స్కూళ్లలోనూ కళాశాలలోనూ 1-19 సంవత్సరముల వయసు గల పిల్లలకు మ్రింగిస్తున్నామని తెలిపారు . రామచంద్రపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు డి హేమ సుధీర్ , డాక్టర్ శివారెడ్డి , వెల్ల పీహెచ్సీ డాక్టర్ వి స్వాతి భవాని పర్సనల్ హైజిన్ గురించి తెలిపారు. డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు మాట్లాడుతూ ద్రాక్షారామ పిహెచ్సి పరిధిలో 8410 పిల్లలకు గాను 8157 పిల్లలకు మ్రింగించి 96%, వెల్ల పీహెచ్సీ పరిధిలో 2511 పిల్లలకు గాను 2340 పిల్లలకు మ్రింగించి 94% నమోదు జరిగిందని, మిగిలిన పిల్లలకు ఈనెల 24వ తారీఖున మాప్ అప్‌గా అందిస్తామని తెలిపారు. రామచంద్రపురం పట్టణంలో 95% పిల్లలకు మ్రింగించారనిచారని తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోటిపల్లి కుసుమ లక్ష్మీ కుమారి గారు, సూపర్వైజర్ లు డి వైకుంఠ రావు, జీ రత్నం, డి రాజేశ్వరి , బి మరియమ్మ మరియు ఏఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్ లు , ఉపాధ్యాయులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనిభారం తగ్గించాలంటూ విఆర్వోలు నిరసన

### కాజులూరు తాహశీల్దార్‌కు వినతిపత్రం




ప్రజా భూమి ప్రతినిధి - కాజులూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సంఘం పిలుపు మేరకు కాజులూరు మండల పరిధిలో వి ఆర్వోలు లంచ్ టైమ్‌లో నల్ల రిబ్బనులతో తమ నిరసనను వ్యక్తంచేశారు. ఈసందర్భంగా పని వత్తిడి కారణంగా రాష్ట్రంలో ఉన్న పలువురు విఆర్వోలు యాక్సిడెంట్లుకు గురౌతున్నారని, అలాగే ఇంకొందరైతె సూసైడ్ చేసుకుంటున్నారంటూ నిరసన వ్యక్తం చేశారు. పని భారం డోర్ టు డోర్ సర్వేలు ఒక దాని తర్వాత ఒకటి చేసేలా అన్ని సర్వేలు ఒకేసారి చేయమడంవల్ల వీఆర్వోలు మానసికంగా కృంగి పోతున్నవల్ల పేర్కొన్నారు.పని భారం తగ్గించాలని బకాయిలు ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలి నల్ల బార్జీలు దరించి తమ నిరసననిని తెలిపారు.అనంతరం కాజులూరుతాహశీల్దార్ జి.ఠాగూర్‌కి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

### ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాలరావు



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

18వ తేదీ బుధవారం ఉదయం09.00 గంటల నుండి మధ్యాహ్నం 13.00 వరకు పలు ఫీచర్లు పరిధిలో విద్యుత్కు అంతరాయం కలగనుందని రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రత్నాలరావు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 33/11కేవి ద్రాక్షారామ సబ్‌స్టేషన్ యందు 11కేవి ద్రాక్షారామ ఫీడర్, 11 కేవి, ఆర్డబ్ల్యూఎస్ ఫీడర్,11కే.వి ఇండస్ట్రియల్ ఫీడర్, 11కేవి, కాపవరం ఫీడర్ 11కేవి తాళ్లపాలెం ఫీడర్ విద్యుత్ మరమ్మతులు, కొరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయబడును అని విద్యుత్తు లేని ప్రాంతంలో ద్రాక్షారామ, అన్నయ్య పేట, తోటపేట, వెంకటాయపాలెం, తాళ్లపాలెం, వేగయ్యమ్మపేట చిన్నంపేట, బాపన్నయ్య చెరువు నలపత్తిపాడు, వెలం పాలెం, ప్రాంతంలో విద్యుత్తు నిలిపివేయబడినని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాలరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని ఈసంధర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పొగాకు పంట ధ్వంసం

### కంట నీరు పెడుతున్న మహిళా రైతు

ప్రజాభూమి - బుట్టాయగూడెం

భూ వివాదం పేరుతో వర్జీనియా పొగాకు పంటను ధ్వంసం చేయడంతో, ఒక మహిళా రైతు ఆవేదనతో కంటనీరు పెడుతుంది. తిరుపతి పద్మ అనే మహిళా రైతు తన తల్లి ద్వారా తనకు వారసత్వ హక్కుగా సంక్రమించిన సర్వే నెంబర్ 602లో రెండు ఎకరాలలో వర్జీనియా పొగాకు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు మహిళలు ఆ భూమి అసైన్ ల్యాండ్ అంటూ, ఆ భూమిపై తమకు హక్కులు తమకే ఉన్నాయంటూ మహిళా రైతు తిరుపతి పద్మ సాగుచేసిన వర్జీనియా పొగాకు మొక్కలను సుమారు అరెకరం మేర పీకి, ప్రక్కనే ఉన్న పంట కాలువ ఒడ్డున పడవేశారు. ఉదయాన్నే పొలం వెళ్లి చూసుకున్న మహిళా రైతు పద్మ ఆమె భర్త మధుబాబు పంట ధ్వంసం కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి పద్మ మాట్లాడుతూ తన తల్లి నుండి తనకు వారస త్వంగా సంక్రమించిన పొలంలో గత 15 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని చెప్పారు. సుమారు గత ఆరు నెల లుగా బొట్టాయిగూడెం మండలం తూర్పు రేగుల గుంటకు చెం దిన చోడెం రమణ అనే మహిళ మేము సాగు చేసుకుంటున్నా భూమిని అసైన్డ్ భూమిగా పేర్కొంటూ దానిపై హక్కులు తమకే ఉన్నాయంటూ వివాదానికి దిగిందని చెప్పారు. దీనిపై మండల తహసిల్దార్, పోలీస్ అధికారులకు వ్రాతపూర్వక ఫిర్యాదు చేసామని వివరించారు. ఈ నేపథ్యంలో చోడెం రమణ ఈనెల 16వ తేదీ సోమవారం రాత్రి మరి కొంతమంది మహిళలతో పంట భూమిలోకి చొరబడి పొగాకు పంటను ధ్వంసం చేసి నట్లు చెప్పారు. ఈ సంఘటనపై రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు మహిళా రైతు తిరుపతి పద్మ తెలిపారు.

## 3838 పిల్లలకు ఆల్బెండజోల్ బిళ్ళలు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 3838 మంది పిల్లలకు స్కూల్స్ కాలేజ్ మరియు అంగన్వాడి కేంద్రాల్లో గల 1 నుండి 19 సంవత్సరముల మధ్య పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మింగించడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పవన్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమములో భాగంగా డాక్టర్ పవన్ కుమార్ మరియు హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్ మండల కేంద్రంలో ఉన్న గిరిజన బాలురు మరియు బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మింగడం వలన కలిగే ప్రయోజనాలను వివరించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రాజు, రమాదేవి. వార్డెన్ నాగరాజు ఏఎన్ఎం అన్నపూర్ణ, ఆశాకార్యకర్త శోభారాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ కాలభైరవస్వామి సన్నిధిలో ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

- 3 రోజుల పాటు ఘనంగా సాగిన ఉత్సవాలు
- ఆకట్టుకున్న మానస నృత్య నిలయం వారి ప్రదర్శన
- అమావాస్య, కంకదారణ పూజలతో ముగింపు



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని శ్రీస్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ముగిసాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ ఉత్సవాల్లో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. పూజారి ధనుంజయ ఆచారి ఆధ్వర్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. స్వామి వారికి భక్తుల చేత అభిషేకం చేసే అవకాశం కల్పించారు. లింగోద్భవ సమయంతో పాటు అమావాస్య గడియల్లో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. భైరవున్ని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ధర్మవరంకి చెందిన మానస నృత్య కళా నిలయం వారితో నాట్య ప్రదర్శన నిర్వహించారు. పరమశివునికి సంబంధించిన పాటలకు చిన్నారుల అద్భుతమైన ప్రదర్శన వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నృత్యప్రదర్శనలో పాల్గొన్న వారికి ఆలయం తరుపున మెమెంటోలు అందజేశారు. అమావాస్య పూజల్లో భాగంగా కూష్మాంఢ దీపోత్సవాన్ని నిర్వహించారు. స్వామి ఎదుట బూడిదగుమ్మడికాయలపై దీపాలు వెలిగించి దీపోత్సవంలో పాల్గొన్నారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన కంకణాలను పూజారి ధనుంజయ ఆచారి భక్తులకు అందజేశారు. అలాగే గుమ్మడికాయలు, కొబ్బరికాయలను భక్తులు తీసుకెళ్లారు. రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవాదళ్ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు...

## బాలికా సదనం సమస్యలు పరిష్కరించాలి

### -వినతిపత్రం అందజేసిన ఏఐడిఎస్ఓ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని డిబి కాలనీ లో ఉన్న ప్రభుత్వ బాలికల సదనం సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐడిఎస్ఓ జోనల్ అధ్యక్షురాలు పూజిత మాట్లాడుతూ, పట్టణంలోని ప్రభుత్వ బాలికా సదనం హాస్టల్ లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 22 మంది చదివే పిల్లలు ఉంటున్నారని తెలిపారు. అక్కడ ఉన్న పిల్లలకు పాలు, పెరుగు, ఇలాంటి పదార్థాలు ఇవ్వడం లేదని, గతంలో స్కూల్ కి వెళ్లడానికి ఆటో సదుపాయం ఉండేదని, ప్రస్తుతం ఫిబ్రవరి నెల నుండి తీసివేశారని పేర్కొన్నారు. ప్రతిరోజు చల్ల నీళ్లతో స్నానం చేయాల్సి వస్తోందని, దీని కారణంగా అనారోగ్యం పాలవుతున్నారని, మరోవైపు నీటి సదుపాయం సరిగ్గా లేకపోవడంతో వారానికి ఒకసారి స్నానం చేయాల్సివస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ హాస్టల్లో పిల్లల పట్ల వ్యవహరించే తీరు సరిగ్గా లేదని వాపోయారు. అధికారులు హాస్టల్ ను వెంటనే తనిఖీ చేసి సరైన సదుపాయలు, వసతులు సకాలంలో కల్పించాలని, సరైన పోషక ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి వాహన ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు రెవెన్యూ అధికారి ఈశ్వరయ్య స్పందిస్తూ సమస్యలపై అధికారులకు తెలియజేసి పరిష్కారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దినేష్, తేజ, అనిల్, పావని, భవ్య, సహన, జ్యోతి, భాను తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ ఫలితాల్లో ఎల్.ఆర్.జి.విద్యార్థుల ప్రతిభ

### -అభినందించిన యాజమాన్యం, అధ్యాపకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండల పరిధిలో ఎల్.ఆర్.జి.నాయుడు జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్.ఆర్.జి. అకాడమీ విద్యార్థులు ఎన్.టి.ఏ ప్రకటించిన జేఈఈ ఫలితాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. కళాశాలకు చెందిన విద్యార్థి మనోజ్ 93 పర్సంటైల్ తో కళాశాల పరిధిలో మొదటి స్థానాన్ని పొందగా మరో ఏడు మంది విద్యార్థులు నిఖిల ప్రియ, కార్తీక్ కుమార్, సతీష్ భార్గవ్, సాయిసంపద, రమ్య బాయి, రాజేశ్వర్ నాయక్, అన్విక జేఈఈలో అర్హత సాధించారు. ఆయా విద్యార్థులు, తల్లి తండ్రులను ఎల్.ఆర్.జి విద్యాసంస్థల కార్యదర్శి బాలసుందరం, కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, అకాడమిక్ డైరెక్టర్ ప్రసాద్, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా బాలసుందరం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థి ఇంత మంచి పర్సంటైల్ తెచ్చు కోవడం గొప్ప విషయమని ప్రశంసించారు. మంచి కళాశాలలో అడ్మిషన్ పొంది కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరుప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులను సైతం అభినందించారు.

## ధర్మవరంలో ఈ నెల 19న ఘనంగా శివాజీ మహారాజ్ 399వ జయంతి వేడుకలు.. హరీష్ బాబు



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలో ఈ నెల 19వ తేదీ గురువారం సాయంత్రం హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ 399వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మంత్రి ఆధ్వర్యంలో మహాశోభాయాత్రను నిర్వ హించ నున్నట్లు వారు తెలిపారు. ఈ శోభాయాత్ర ధర్మవరం పట్టణంలోని చౌడమ్మ గుడి, గాంధీనగర్ ప్రాంతం నుంచి ప్రారంభమై అటల్ బిహారీ వాజ్‌పేయి సెంటర్ వరకు వైభవంగా కొనసాగనుంది అని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ పరాయి స్త్రీని తన తల్లి, అక్క, చెల్లెలుగా భావించిన మహనీయుడు అని పేర్కొన్నారు. కులం, మతం, వర్గం, ప్రాంతం, భాష అనే భేదాలు లేకుండా జాతి సమైక్యత, దేశ సమగ్రత, ధర్మ పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడిగా ఆయన నిలిచారని చెప్పారు. ఆ రోజు సాయంత్రం సాయంత్రం నిర్వహించే శోభాయాత్రలో ధర్మవరం నియోజకవర్గంలోని యువత, మహిళలు, పెద్దలు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## రక్తహీనత అతిపెద్ద ఆరోగ్య సమస్య

### -విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



ప్రజా భూమి, ధర్మవరం

పిల్లల సంపూర్ణ ఆరోగ్యం అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారి సతీష్ రెడ్డి సూచించారు. ప్రస్తుతం రక్తహీనత అతిపెద్ద ఆరోగ్య సమస్యలు నెల కొందన్నారు. మంగళవారం స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్నది తల్లిదండ్రుల కోరికని, అయితే భారతదేశంలో సుమారు 40 శాతం చిన్నారులు రక్తహీనతతో భాధ పడుతున్నారని పేర్కొన్నారు. పోషణలోపం, శుభ్రత లోపం తదితర కారణాల ద్వారా పిల్లల ఆరోగ్యం క్షీనిస్తుందన్నారు. పిల్లలు మట్టిలో ఆడుకొని అపరిశుభ్రతకు లోనవుతారని, మలవిసర్జన తర్వాత, ఆహారానికి ముందు చేతిశుభ్రత అత్యంత ముఖ్యమని సూచించారు. బాక్టీరియా ద్వారా పేగులలో నులి పురుగులు ఏర్పడి ఆరోగ్యానికి హాని కలుగచేస్తాయని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు 19 ఏళ్ల లోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతోందని, వీటి ద్వారా నులి పురుగులు నివారించ వచ్చని పేర్కొన్నారు. దీనికి తోడు పిల్లల్లో రోగ నిరోధకశక్తి, జ్ఞాపకశక్తి పెరిగి విద్యాభివృద్ధి, చురుకుదనం, ఆరోగ్యభివృద్ధి కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఉషారాణి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ముస్తఫా, పద్మలీల, జయశీల, కల్పన అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



ప్రజాభూమి ,ఎన్ పి కుంట

మండలంలోని వెలిచెలమల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రైతు ప్రతాప్ రెడ్డి పొలంలో మామిడి తోట యాజమాన్యం పద్ధతులపై ఉద్యాన అధికారి ప్రతాప్ రెడ్డి గ్రామంలోని మామిడి సాగు చేస్తున్న రైతులకు మామిడి యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి పూత మరియు పిందె దశలో ఉండడం వలన రసాయనిక మందులు ఏవి పిచికారి చేయకూడదని తెలిపారు. పిందెలు బఠానీ, గోలి సైజు వచ్చిన తర్వాత ఫార్ములా, బోరాన్ పిచికారి చేసుకోవాలని వారు తెలిపారు. అదేవిధంగా మామిడి చెట్లకు యూరియా, సింగిల్ సూపర్ ఫాస్పెట్, పొటాష్, జింక్ సల్ఫేట్, బోరాన్ వంటి ఎరువులను తగు మోతాదులో చెట్లపాదులలో వేసి నీటి తడులు ఇవ్వడం వలన మామిడిలో కాయ సైజు పరిమాణం మరియు నాణ్యత పెరుగుతుంది. అలాగే మామిడికాయలు బత్తాయి సైజు అంత పరిమాణం ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్స్ ని కట్టిన యెడల చీడపీడలు మరియు ఊజీ వంటి సమస్యల నుంచి కాపాడుకొని మార్కెట్ నాణ్యత ప్రమాణాలను పెంచుకొని దిగుబడి సాధిస్తూ అధిక ఆదాయం పొందవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ( రైతు విశిష్ట సంఖ్య) ఆయా గ్రామాల్లో ఇంకా నమోదు చేయించుకోని రైతులు ఈ నెల 25వ తేదీలోపు చేయించుకోని ఎడల వారికి పీఎం కిసాన్ మొదలగు ప్రభుత్వ పథకాలు భవిష్యత్తులో అందవని తెలియజేశారు. అలాగే ఈ పంట నమోదు ఈనెల 20వ తేదీలోపు పూర్తి చేసి 25వ తేదీలోపు ఈ కేవైసీ పూర్తి చేయాలని రైతులకు మరియు రైతు సేవా కేంద్ర సిబ్బందికి సూచించారు.

## పి.ఎం.ఎస్.హెచ్.ఆర్.ఐ. పథకానికి ముదిరెడ్డిపల్లి పాఠశాల ఎంపిక

### -రూ.1.52 లక్షల క్రీడా సామాగ్రి పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముదిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల పి.ఎం. ఎస్.హెచ్.ఆర్.ఐ. పథకానికి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారికి గంగప్ప పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఈ పథకం కింద మంజూరైన నిధులు రూ. 1.52 లక్షల విలువైన క్రీడా సామాగ్రిని కొనుగోలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధామణికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల ఈ పథకానికి ఎంపిక కావడం ద్వారా పాఠశాలల స్థిగతులు, రూపు రేఖలు మారిపోతాయన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినపి.ఎం.ఎస్.హెచ్.ఆర్.ఐ. ఈ పాఠశాల ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ క్రీడా సామాగ్రి విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యానికి ఇతోధికంగా తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో రామచంద్రారెడ్డి , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదిలో వంద ఉత్తీర్ణత సాధించాలి

### "డి" విద్యార్థులకు ఆవాస శిక్షణ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పదవ తరగతిలో పాఠశాల పరిధిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యా శాఖ అధికారి గంగప్ప సూచించారు. మంగళవారం ముద్దిరెడ్డిపల్లి పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, డి గ్రేడ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక ఆవాస శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముదిరెడ్డి పాఠశాల పరిధిలో డి గ్రేడ్ విద్యార్థులు లేపాక్షి హాస్టల్ లో నిర్వహిస్తున్న 100 రోజుల ఆవాస శిక్షణలో చేరాలని సూచించారు. డి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను లేపాక్షి లోని కంచి సముద్రం రహదారిలో ఉన్న బిసి బాలుర హాస్టల్ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, ఆ దిశగా విద్యార్థులు ముందుకెళ్లాలన్నారు. అనంతరం విద్యార్థులు ఎలా సన్నద్ధం కావాలి, డి గ్రేడ్ విద్యార్థులు ఎలా ఉత్తీర్ణత సాధించాలి తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఇందులో భాగంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడంతో పాటు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుధామణి, పిడి నాగమణి, పి.టి.ఐ ఆర్టిస్ట్ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పై రైతులకు అవగాహన తహసిల్దార్ దేవేంద్ర నాయక్



ప్రజాభూమి ఎన్ పి కుంట

రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించినట్లు తహసిల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు. వంకమద్ది గ్రామంలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ పరిశీలన రైతులకు రీ-సర్వే ప్రక్రియలో వారి భాగస్వామ్యం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించబడింది. భూమి విస్తీర్ణం, సరిహద్దులు లేదా రికార్డులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే రీ-సర్వే సమయంలో పరిష్కరించబడతాయని తహసిల్దార్ రైతులకు తెలిపారు. సంబంధిత సిబ్బందికి సరైన ధృవీకరణ చేసి ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వబడినవది. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ప్రభంజన్ వీఆర్వో అనూష, సర్వేయర్లు యశ్వర్ధన్, నాగేంద్ర పాల్గొన్నారు

## రైల్వే డిఆర్ఎంతో చర్చించిన ఆటో కార్మికుల సమస్యలు : ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో రైల్వే స్టేషన్‌కు చెందిన ఆటో యూనియన్ నాయకులు, ఆటో కార్మికులు కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. దశాబ్దాలుగా అనంతపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చుతూ జీవనం సాగిస్తున్న ఆటో కార్మికులపై ఇటీవలి ఫీజుల పెంపు, ప్రైవేట్ పికప్ పాయింట్ వ్యవస్థల వల్ల ఆర్థిక భారం పెరిగిందని వారు తెలిపారు. ఇది వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని నాకు వివరించారు. వారి ఆవేదనను పూర్తిగా అర్థం చేసుకుని, ఆటో కార్మికుల సమక్షంలోనే రైల్వే డిఆర్ఎంతో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను తెలియజేశాను. ఈ అంశంపై ప్రభుత్వం, రైల్వే శాఖలతో చర్చించి వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎంపీ అంబిక వారికి భరోసా ఇచ్చారు. అదే సమయంలో ఆటో కార్మికులు సరసమైన ధరలతో ప్రయాణికులకు మంచి సేవ అందిస్తూ ప్రజల్లో నమ్మకం సంపాదించుకోవాలని సూచించాను. ప్రజల విశ్వాసమే వారి బలమని, అదే వారికి మంచి పేరు, స్థిరమైన భవిష్యత్తును ఇస్తుందని తెలియజేశారు. కార్మికుల సంక్షేమం నా బాధ్యత. వారి హక్కుల కోసం, జీవనోపాధి రక్షణ కోసం నా ప్రయత్నం ఎప్పటికీ కొనసాగుతుందన్నారు.

## విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న స్ఫూర్తి నైపుణ్యాన్ని వెలికి తీయాలనీ అదే ప్రభుత్వ లక్ష్యం జిల్లా కలెక్టర్, ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం


అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాప్ లీగ్ -- 2026లో భాగంగా చెస్ లీగ్ పోటీలను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తో కలిసి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఉత్తమమైన క్రీడాకారులను తీర్చిదిద్దే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను చేపట్టిందన్నారు. అందులో భాగంగానే అనంతపురంలో జిల్లా స్థాయి చెస్ పోటీలు



నిర్వహించబడుతున్నాయిన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి తిరుపతిలో జరిగే పోటీలకు హాజరవు తున్నారన్నారు. అక్కడి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే విధంగా సమగ్ర ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న స్ఫూర్తి, నైపుణ్యాన్ని వెలికితీసి వారికి సరైన వేదికను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయిన్నారు. ముఖ్యంగా చెస్ వంటి మేధో క్రీడలు ఆలోచనా శక్తిని పదును పెడతాయన్నారు. జిల్లాలో క్రీడా రంగం అభివృద్ధికి, యువ ప్రతిభను ప్రోత్సహించేందుకు అవసరమైన అన్ని సహకారాలు అందించేందుకు నేను కట్టుబడి ఉన్నానన్నారు. మన అనంతపురం నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరెంతో మంది క్రీడాకారులు వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, శివ, బంధుకు రాజా తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### -వలు కేసుల్లో నిందితుడు అద్దాల నారాయణస్వామి అరెస్ట్
### -వివరాలను వెల్లడించిన డిఎస్పీ మహేష్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడితే అలాంటి వారిపై పోలీస్ శాఖ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని డిఎస్పీ మహేష్ స్పష్టం చేశారు. బైండోవర్ కాలంలో నేరానికి పాల్పడిన వారు కోర్టులో ఒప్పుకున్న బాండ్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని, చెల్లించకపోతే చట్ట ప్రకారం రిమాండ్ కు పంపిస్తామని ఆయన హెచ్చరించారు. లేపాక్షి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు బైండోవర్ ఉల్లంఘించిన అద్దాల నారాయణస్వామి 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ విషయం మంగళవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తి వివరాలను వెల్లడించారు. లేపాక్షి మండలం కంచి సముద్రం గ్రామానికి చెందిన అద్దాల నారాయణస్వామిను గతంలో గొడవలు, అల్లర్లు, మహిళపై లైంగిక వేధింపుల కేసుల్లో బైండోవర్ చేయడం జరిగిందన్నారు. బైండోవర్ కాలంలోనే మళ్లీ నేరానికి పాల్పడ్డాడని, దీంతో తహసీల్దార్ ఉత్తర్వుల మేరకు కోర్టులో చలాన్ చెల్లించాల్సి ఉండగా అతను చెల్లించకపోవడంతో బి. ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ 141, 142 ప్రకారం 15 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయబడినప్పటికీ, పదేపదే నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో చట్టపరమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ప్రజాశాంతిని భంగం చేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని డిఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐలు రాజగోపాల్ నాయుడు, అంజినేయులు, జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వైభవంగా దిన్నెపాటి గంగమ్మ తల్లి తిరుణాల ..బండలాగుడు పోటీలు

### అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపు రం గ్రామం కదిరి రోడ్డులో కొలువై ఉన్న దిన్నెపాటి గంగమ్మ తిరుణాల కార్యక్రమాన్ని అత్యంత వైభవం గా నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి సుంకుర వెంకట నారాయణ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 6 గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మధ్యాహ్నం 12 గంటల కు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి ఒంగోలు గిత్తలచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎనిమిది గంటలకు ఉమామహేశ్వరి ఈవెంట్స్ ఒంగోలు వారిచే అమ్మవారి శక్తి స్వరూ పం బృందావన వేషధారణలు సుంకర బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోటీలలో మొదటి బహుమతి లక్ష రూపాయలు ఎంపీ అవినాష్ రెడ్డి ఇవ్వనున్నట్లు ఆయన తెలి పారు. రెండవ బహుమతి 80 వేల రూపాయలు రమేష్ నాయుడు, విజయ్ కుమార్ నాయుడు లు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. మూడో బహుమతి 60 వేల రూపాయలు ఆంజనేయ నాయుడు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నాలుగో బహుమతి 40 వేల రూపాయలు కడియాల లక్ష్మీనారా యణ, కడియాల జనార్ధన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐదో బహుమతి 20 వేల రూపాయలు సురేంద్ర నాయుడు, సాయి కృష్ణ నాయుడు లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరో బహుమతి 12,000 శ్రీ యోగ బాయిలర్స్ వారు ఇవ్వనున్నట్లు తెలిపారు. బహుమతి పదివేల రూపాయలు ఋషికేశవరెడ్డి ఇవ్వనున్నట్లు తెలిపారు. బహుమతులు రాని ప్రతి జతకు 5000 రూపాయలు కన్సిలేషన్స్ బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మాధవరం-1గ్రామ పంచాయతీ కార్యదర్శి సెలవులో వుండటంతో తప్పని ఇక్కట్లు

ప్రజాభూమి, సిద్ధవటం




మండలంలోని అతిపెద్ద గ్రామ పంచాయతీల్లో ఒకటైన మాధవరం-1 మేజర్ గ్రామ పంచాయతీలో గత వారం రోజులుగా పాలన స్తంభించిపోయింది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి చేపూరి లక్ష్మి నరసయ్య గత వారం రోజులుగా సెలవులో ఉండటంతో, గ్రామ సచివాలయం-1 మరియు సచివాలయం-2 పరిధిలోని పనులు పెండింగ్‌లో పడిపోయాయి. కార్యదర్శి సంతకం లేనిదే కుల, ఆదాయ మరియు ఇతర ధృవీకరణ పత్రాల జారీ ఆగిపోయింది. దీనివల్ల విద్యార్థులు, నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనుల పర్యవేక్షణ లోపించిందని, కొన్ని ప్రాంతాల్లో మురుగు, కాలువలు నిండిపోయి దుర్వాసన వస్తోందని, పలుచోట్ల వీధి కుళాయిల పైపు లైన్లు లీకేజీల సమస్యల పట్ల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో పలుచోట్ల వీధి ద్వీపాలు, వీధి కుళాయిల లీకేజీలు రోజువారీ పనుల కోసం పంచాయతీ పరిధిలోని ఇతర ప్రాంతాల నుంచి సచివాలయానికి వస్తున్న ప్రజలు, కార్యదర్శి లేకపోవడంతో వెనుదిరిగి వెళ్లాల్సి వస్తోంది. వారానికి పైగా కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో సచివాలయ సిబ్బందికి మార్గదర్శనం చేసేవారు కరువయ్యారని ప్రజలు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే మాధవరం-1 పంచాయతీకి ఇన్-చార్జ్ కార్యదర్శిని నియమించాలని లేదా ప్రస్తుతం సెలవులో ఉన్న కార్యదర్శి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గత కొంతకాలంగా మూతపడ్డ పశు వైద్యశాల



ప్రజాభూమి, సిద్ధవటం

: గ్రామీణ పశు వైద్యశాల గత కొన్ని రోజులుగా మూతపడడంతో పాడి పశువుల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిద్ధవటం మండలం ముమ్మడి గుంటపల్లి గ్రామంలో గ్రామీణ పశు వైద్యశాల గత కొన్ని రోజులుగా మూతపడి ఉండడంతో పాడి పశువుల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత పాడి పశువుల రైతులు మంగళవారం మాట్లాడుతూ బర్రెలు, మేకలు అనారోగ్యంతో ఉండడంతో వైద్య చికిత్సల కోసం బర్రెలు తీసుకుని వస్తే పశు వైద్యశాల మూతపడి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పశువులకు వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకొని వైద్యశాలలు ఏర్పాటు చేస్తే అధికారుల నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి పాడి పశువుల చికిత్సల కోసం వైద్యశాల అందుబాటులోకి తీసుకురావాలని రైతులు తెలిపారు. మూతపడ్డ గ్రామీణ పశువైద్యశాలపై భాకరాపేట పశు వైద్యాధికారి డాక్టర్ శివ శంకర్ వివరణ కోరగా ముమ్మిడిగుంట పశు వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వెటర్నరీ అధికారి డిప్యూటేషన్ పద్ధతిపై కడపకు బదిలీపై వెళ్లడంతో సిబ్బంది కొరత ఏర్పడిందని త్వరలోనే రైతులకు పశు వైద్యశాల అందుబాటులోకి తీసుకొస్తామని డాక్టర్ శివశంకర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు పీఎం రాహత్ గొప్ప వరం బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పీఎం రాహత్ పథకంతో గొప్ప ముందడుగు వేసింది. రోడ్డు ప్రమాద బాధితులకు ఉచితంగా అత్యవసర వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడేందుకు మానవతా నిర్ణయం' తీసుకుంది.ప్రయోజనాలు ప్రమాదం జరిగిన వెంటనే గొల్డెన్ అవర్‌లో అత్యవసర చికిత్స, ఎలాంటి రోడ్డు ప్రమాదమైనా ?1.5 లక్షల వరకు ఉచిత చికిత్స, ప్రమాదం జరిగిన రోజు నుంచి ఏడు రోజుల వరకు ఉచిత చికిత్స, డయల్ 112 ద్వారా ప్రమాద బాధితులకు అంబులెన్స్ సౌకర్యం హర్షనీయమని బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ తెలియజేశారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాల బాలికలకు ఉచితంగా చలిదుప్పట్ల పంపిణీ



ప్రజాభూమి పోరుమామిళ్ల

పోరుమామిళ్ల లోని శాంతి ప్రేమ సేవా సమాజం ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు 272 మంది విద్యార్థినులకు ఉచితంగా చలి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. గీతా మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా తమ ఉనికిని చాటాలన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనము అన్ని రంగాల్లో రాణించగలమని కావున పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు మా పాఠశాలకు అందజేయాలని కోరుచున్నాము అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినులు ఉపాధ్యాయులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిత్యపూజయ్య స్వామికి రికార్డు స్థాయి ఆదాయం



ప్రజాభూమి, సిద్దవటం

: ప్రముఖ పుణ్యక్షేత్రమైన నిత్యపూజకోనలో 2026 మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ ఏడాది భక్తుల తాకిడి పెరగడంతో ఆలయానికి రికార్డు స్థాయిలో రూ. 22,69,713 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి (ఈఓ) ఏ. శ్రీధర్, ఆలయ చైర్మన్ జింగిటి రాజేంద్రప్రసాద్ సంయుక్తంగా ప్రకటించారు.మంగళవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదాయ వివరాలను వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఆదాయంలో రూ. 6,43,092 పెరుగుదల కనిపించడం విశేషమని పేర్కొన్నారు. ఆదాయ వివరాలు హుండీ కానుకలు: రూ. 14,96,077, దర్శనం టికెట్లు: రూ. 29,400, తలనీలాల ద్వారా: రూ. 7,10,000, కళ్యాణ చదివింపులు: రూ. 9,120, కళ్యాణ లడ్డూల విక్రయం: రూ. 25,116 వీటితో పాటు భక్తులు తమ మొక్కుల రూపంలో 7 గ్రాముల 920 మిల్లీ గ్రాముల బంగారాన్ని, 775 గ్రాముల వెండిని హుండీలో సమర్పించినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేసిన ఏర్పాట్లు, స్వామివారి పట్ల ఉన్న అచంచల విశ్వాసం కారణంగానే ఈ స్థాయిలో ఆదాయం పెరిగిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలంలోని కొన్ని గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 33 కె వి లైన్స్ మరమ్మతు కార్యక్రమం వున్నందున 33/11 కె వి నల్లపురెడ్డిపల్లి ,ఈ కొత్తపల్లి , సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలకు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు గురువా రం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సప్లై లో అంతరాయం కలుగనుందని, కావున దయచేసి ప్రజలు,రైతులందరూ విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీ భారతి హై స్కూల్ పూర్వ విద్యార్థి ముక్కర సాకేత్‌కు అభినందనల వెల్లువ



ప్రజాభూమి, సిద్ధవటం

మండలంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ శ్రీ భారతి హై స్కూల్ పూర్వ విద్యార్థి అయిన ముక్కర సాకేత్ జేఈఈ మెయిన్స్ 2026 జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలో 99.997 పర్సంటైజ్ సాధించి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాడు. ఈ విజయంపై శ్రీ భారతి హై స్కూల్ యాజమాన్యం ముక్కర వెంకట సుబ్బారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముక్కర నిర్మలాదేవి సాకేత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. వంతాటిపల్లి గ్రామానికి చెందిన ముక్కర వెంకట సుబ్బారెడ్డి, నిర్మలాదేవి దంపతుల కుమారుడైన సాకేత్ చిన్ననాటి నుంచే ప్రతిభావంతుడిగా, క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా పేరు పొందాడు. పాఠశాలలో చదువుతున్న రోజుల నుంచే అతడికి గణితం, విజ్ఞానశాస్త్రం పట్ల ప్రత్యేక ఆసక్తి ఉండేదని, ఉపాధ్యాయుల మార్గనిర్దేశంతో నిరంతర సాధన ద్వారా ఈ స్థాయికి ఎదిగాడని వారు తెలిపారు. సాకేత్ సాధించిన 99.997 పర్సంటేజ్ కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా, సిద్ధవటం మండలం, వంతాటిపల్లి గ్రామం మరియు శ్రీ భారతి హై స్కూల్‌కు గర్వకారణమని యాజమాన్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ముక్కర వెంకట సుబ్బారెడ్డి, నిర్మలా దేవి మాట్లాడుతూ సాకేత్ విజయం వెనుక మా కుటుంబం మాత్రమే కాకుండా, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, పాఠశాల వాతావరణం, విద్యార్థులు కష్టపడి చదవాలనే సంకల్పం ప్రధానంగా ఉన్నాయి. సాకేత్ విజయం మా పాఠశాల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ భారతి హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వంతాటిపల్లి గ్రామస్తులు, సిద్ధవటం ప్రాంత ప్రజలు సాకేత్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అతని భవిష్యత్తు మరింత వెలుగొందాలని ఆకాంక్షించారు.

## హలో కార్మిక చలో కడప ఏఐటీయూసీ




ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఫిబ్రవరి 22, 23న ఏఐటీయూసీ 12వ కడప జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ కార్మికులకు సిద్ధం కావాలన్నారు. పోరుమామిళ్ల ఏఐటీయూసీ మండల సమితి విలేకరుల సమావేశంలో వారు. మాట్లాడుతూ 12 సంవత్సరాల బిజెపి పాలనలో కార్మికులకు అన్యాయం చేయడం తప్ప ఎలాంటి న్యాయం జరగలేదని వారు కోరారు అలాగే నోటికి 85% అసంఘటితంగా కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు, చట్టబద్రత, కలిగిన 44 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మిక జీవితాలను నాశనం చేయాలనుకోవడం ఆలోచన బిజెపి ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. అలాగే, ఫిబ్రవరి, ఆది, సోమవారం 12వ కడప జిల్లా మహాసభలు కడప నగరంలో జరగబోతున్నాయి ఈ మహాసభలకు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక కార్మిక ఉపాధ్యాయ,రైతాంగ, విధానాలపై చర్చ జరిపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు చేస్తున్న అన్యాయాలపై సమర శంఖారావం పూరించే విధంగా కడప జిల్లా మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలకు ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, పంచాయతీ, గ్రీన్ అంబాసిడర్, ఆటో, భవనం, స్కూల్ వాచ్మెన్, పెయింటర్స్, తోపుడు బండ్లు, మున్సిపాలిటీ, ఆల్వేన్, హమాలి, సివిల్ సప్లై, విద్యుత్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఏఐటీయూసీ కడప జిల్లా మహాసభలు విజయవంతానికి భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు పీరయ్య, సఫా, మండల సహాయ కార్యదర్శి కేశవ, పంచాయతీ నాయకులు గురయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే వ్యాలీ విద్యార్థి రైల్వే అసిస్టెంట్ లోకో పైలట్‌గా ఎంపిక

### - 2016 బ్యాచ్ ఈసీఈ విద్యార్థి సాయి కుమార్



ప్రజాభూమి, వేంపల్లె

ఆర్కే వ్యాలీ 2016 బ్యాచ్ ఈసీఈ విభాగానికి చెందిన బి. సాయి కుమార్ రైల్వే శాఖలో అసిస్టెంట్ లోకో పైలట్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ డైరెక్టర్‌ను కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. తనకు విద్యాబోధన చేసిన అధ్యాపకులు, యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎస్‌సి గ్రాడ్యుయేట్ కంబైన్డ్ లెవెల్ పరీక్ష రెండో దశ కూడా రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఆర్కే వ్యాలీలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివితే విజయాలు సాధ్యమవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ఎస్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ పి. రవికుమార్, డీన్ అకాడమిక్స్ రమేష్ కైలాస్, ఈసీఈ అధ్యాపకుడు పవన్ కుమార్, బయాలజీ అధ్యాపకుడు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు గురుకులవిద్య వరం

### గురుకుల ప్రవేశాల పోస్టర్ల ఆవిష్కరించిన రఘునాథ్ రెడ్డి, జయ భరత్ రెడ్డి లు



ప్రజాభూమి,పులివెందుల

గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, తొండూ రు మండల టిడిపి పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి లు అన్నారు.మంగళవారం పులివెందుల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో డా బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిని కలిసిఈ సందర్భంగా 2026-27 విద్యా సంవత్స రానికి గాను 5వ తరగతి,ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించిన ప్రచార పత్రాలను వారి చేతులు మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందిస్తున్న గురుకులాల్లో చేరేందుకు ఫిబ్రవరి 19వ తేదీ లోపు అర్హులైన విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని నియోజకవర్గంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం, కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కె.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అట్టలు, పెన్నులు పంపిణీ

### -విద్యార్థినిలు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలి
### -కేపీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోలా ప్రసాద్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీరామ హాల్ రోడ్డు సమీపంలో ఉన్న వై.ఎస్.వి.పి.ఎం మహిళా జూనియర్ కళాశాలలో 500 మంది విద్యార్థినిలకు కె.పి ఫౌండేషన్ చైర్మన్ , దళిత ఫెడేరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం అట్టలు, పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాల న్నారు. ఈ కాలేజీ నుండి జిల్లా మొదటి ర్యాంకు, నియోజకవర్గ మొదటి ర్యాంకు, పట్టణ మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థినిలు సెల్ ఫోన్లు చూడడం మానుకోవాలి అన్నారు. సెల్ ఫోన్లు చూడడం వలన అనేక నష్టాలు ఉన్నాయన్నారు. బాగా చదివి కాలేజీకి, మన ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. మహిళల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రశాంత్, పాస్టర్ కృప రాజు, పాస్టర్ దేవరాజు, అశోక్ ప్రకాష్ రాజు అజారుద్దీన్ చిన్నప్ప విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా కంపెనీ అధికారులది అద్భుత మేధస్సు- పైపులో పైపు లైను

### -వర్షపు నీరు ఏ విధంగా పోతాయి అంటున్న రైతులు
### -పైపులో పైపు తీసేయండి అంటున్న ఆర్ అండ్ బి అధికారులు
### -పట్టించుకోని మెగా కంపెనీ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని కదిరి రింగ్ రోడ్డు కె.వెలమవారిపల్లె పొలాలలో2/2 సర్వే నెంబర్లు రోడ్డు పోగా, అక్కడ ఆర్ అండ్ బి అధికారులు వర్షం నీళ్ళు వెళ్లేందుకు బ్రిడ్జి ఏర్పాటు చేసి అందులో పైపులైను నీళ్లు వెళ్లేందుకు వేశారు. కానీ మెగా కంపెనీ వారు నీటి పైపులైను వెళ్లేందుకు అక్కడ రోడ్డు తవ్వకుండా ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేసిన వర్షపునీరు వెళ్లే పైపులో పైపులు పంపించి పైపులైన్ వేస్తుండగా రామాంజనేయులు నాయుడు అనే రైతు మా పొలంలో నుండి ఎలా పైపులైను పోనిస్తారు మాకు కోటి రెండు లక్షల రూపాయలు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలే దని వారిని అడ్డగించారు. అంతేకాకుండా పైపు లో పైపు వేయడంతో వర్షపు నీళ్ళు ఏ విధంగా వెళ్తాయని రైతులు గ్రామ ప్రజలు అంటున్నారు. అటుగా వెళ్లే ప్రజలు మెగా కంపెనీ వారి మేధస్సు ఆమోహమని అంటున్నారు. అక్కడ రోడ్డు తొగి పైప్ లైన్ వేయాల్సి ఉండగా ఖర్చుతో కూడుకున్న పని అని సులువుగా పైపులో పైపులు పంపిస్తే ఖర్చు మిగులు తుందని ఆలోచించి ఈ విధంగా చేయడం ఏంటని రైతులంటున్నారు. ఇప్పటికైనా మెగా కంపెనీ అధికారులు, ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు స్పందించి పైపులో వేసిన పైపులైను తీసివేయాలని గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

## పిల్లల ఆరోగ్యానికి రక్షగా అల్బెండాజోల్ మాత్రలు



ప్రజాభూమి,పులివెందుల

పిల్లల ఆరోగ్యానికి రక్షగా అల్బెండాజోల్ మాత్రలు పనిచేస్తాయని మెడికల్ అధికారి డా శాంతి కుమార్ అన్నారు. మండలంలోని బెస్తవారిపల్లి గ్రామంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బాకరాపురం యూపిహెచ్‌సీ ఆధ్వర్యంలో జాతీయ డి వార్మింగ్ డే కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 393 మంది విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డా. శాంతి కుమార్ పర్యవేక్షణలో, ఎంపీహెచ్‌ఈఓ ఎన్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డా.శాంతి కుమార్ మాట్లాడుతూ ఈ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, రక్తహీనత మరియు పోషకాహార లోపం తగ్గి, వారి శారీరక, మానసిక అభివృద్ధికి దోహద పడుతుంది అని తెలియజేశారు. ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం చేపడు తున్న ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు ఏఎన్ఎం ప్రేమలత విద్యార్థులకు మాత్రలు ఇచ్చి మ్రింగించడమైనది.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నాయుడుపేట పట్టణ సీఐగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

నాయుడుపేట పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకటేశ్వర్లు మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రకాశం జిల్లా పొదిలిలో సీఐగా పనిచేసిన ఆయన, అక్కడి నుండి వీఆర్ కు వెళ్లారు. తాజాగా ప్రభుత్వం జరిపిన బదిలీల్లో భాగంగా నాయుడుపేట అర్బన్ సీఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

## బాలవివాహాలు చట్టరీత్యా నేరం

### ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్

బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని శ్రీకాళహస్తి రూరల్ మండలం బివి పురం దొడ్లమిట్ట గిరిజన గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ బాలికలకు 18 సంవత్సరాలు పూర్తికాకుండానే అవగాహన లోపంతో మూఢనమ్మకాలతో శ్రీకాళహస్తి దేవుడి పెళ్లి పేరుతో పెళ్లి రోజు సందర్భంగా సామూహిక వివాహాలు జరిపించేస్తున్నారు ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు పేదరికం నిరక్షరాస్యత మూఢనమ్మకాలు మేనరికపు వివాహాలు పేరుతో బాలికలకు వివాహాలు జరిపిస్తున్నారు అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండితే కానీ చట్ట ప్రకారం వివాహం జరిపించరాదని అట్లు జరిపించిన సహకరించిన వారికి కూడా చట్టరీత్య శిక్షార్హులని తెలిపారు కనుక బాలికలను ఉన్నత స్థాయికి చదివించి తల్లిదండ్రులు వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు బాలికల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు బి వి పురం ఆరోగ్య కార్యకర్త నల్లని మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లలు ఆరోగ్యం పిల్లల ఆరోగ్యం విద్య భవిష్యత్ పై ప్రతికూల ఫలితాలు ఇస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ కో కన్వీనర్ రామచంద్ర అంగనవాడి టీచర్ పద్మ గ్రామస్తులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మామిడి కవర్లను సద్వినియోగం చేసుకోవాలి

### ఉద్యాన శాఖ అధికారి ఆసియా

ప్రజాభూమి ప్రతినిధి :యర్రావారిపాలెం

చిన్నగొట్టిగల్లు యర్రావారిపాలెం మండలాలకు గాను 33 లక్షల మామిడి కవర్లు రైతులకు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారిణి ఆసియా తెలిపారు. కాయలు పెద్ద నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు కవర్లు తొడగడం వలన పండు ఈగ, కాయతొలుచు పురుగులను నివారించుకో వచ్చున్నారు. మామిడికాయలు ఎక్కువ కాలం చెట్లపై నిలువ ఉంచడంతోపాటు కాయ పరిమాణం, నాణ్యత పెరిగి మంచి రంగుతో ఉండడం వలన మార్కెట్లో అధిక ధర పలుకుతుందని తెలిపారు. ఒక్కొక్క కవర్ ధర రెండు రూపాయలు కాగ ప్రభుత్వం 50% రాయితీతో ఒక రూపాయి కే రైతులకు ఒక హెక్టార్కు 15000 కవర్లను గరిష్టంగా ఒక్కో రైతు కు 30 వేల కవర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. మామిడి కవర్లు కావలసిన రైతులు తమ పరిధిలోని రైతు సేవ కేంద్రాల సిబ్బందిని లేదా ఉద్యాన అధికారిని సంప్రదించాలని తెలియజేశారు.మండలం లో కొన్ని మామిడి తోటలను పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి భూప్రొఫెజైన్ లేదా ఆసిఫేట్ 1.5గ్రా లీటర్ నీటికి మరియు మాడు ఆంత్రాక్నోస్ తెగులు నివారణ కు కాపర్ ఆక్సి క్లోరైడ్ 50%ఋజూ 3గ్రా లేదా కార్బెండజిం 12% మాన్కోజబ్ 63% 1.5 గ్రా లీటరు నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవాలని రైతులకు చూచన చేశారు. తేనముంచు పురుగుకు బుప్రోఫెజిన్ 25. లీటరు నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవాలని తెలిపారు. మందుల పిచికారీ చేసిన ప్రతిసారి బంక మందును 0.5 లీటరు నీటిని కలుపు కొని స్ప్రే చేయాలి అని సూచించారు.మామిడి సాగులో నాణ్యమైన దిగుబడి మరియు అధిక లాభాలకోసం కవర్ల వాడకం ఎంతో అవసరం అని ఉద్యాన శాఖఅధికారి ఆసియా తెలిపారు. వాటి వలన ముఖ్యఉపయోగాలు తెగుళ్ల నివారణ, నాణ్యమైన రంగు,మచ్చలేని పండ్లు,వర్షం, గాలి మరియు పక్షులు నుండి రక్షణ కల్పించి పండ్లపై ఎటువంటి గీతలు,మచ్చలు పడకుండా కాపాడుతాయి.రసాయనాలు వాడకం తగ్గింపు, ఎగుమతికి అనుకూలంగా ఉంటుందని కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవాలని ఉద్యానశాఖఅధికారిఆసియా తెలిపారు.



## రేణిగుంట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద వి.ఆర్.ఓలు నిరసన

ప్రజా భూమి ప్రతినిధి, రేణిగుంట

ఏపీ వీఆర్వోల అసోసియేషన్ సంఘం నాయకత్వం పిలుపుమేరకు, పని ఒత్తిడి తగ్గిచాలని భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియచేసిన విఆర్వోలు . ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ వీఆర్వోల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎ. శంకరయ్య మాట్లాడుతూ, సమర్వేలో ఉన్న విఆర్వోలకు, యు ఎఫ్ యస్, సర్వే నుంచి మినహాయించాలని, సచివాలయసర్వేలు నుండి మినహాయించాలని, వర్క్ టూ రూల్ తప్పని సరిగా పాటించాలని నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, రామ్మూర్తి, కే సుబ్రహ్మణ్యం, హేమంత్, సతీష్, నలిని, మల్లికార్జున రెడ్డి, ఉమాపతి, సాయి , రామ్ చరణ్, తేజస్విని, ప్రశాంత్, శివ నారాయణ, విశ్వనాథం మరియు వీఆర్ఏలు హరి, నాగరాజు, యశోదమ్మ, భారతి, లలితమ్మ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు .




## "కాలువ బుడ్చితే పంటలు ఎండిపోతాయి -- రైతు జీవితం ప్రమాదంలో!"

### డీకేట్ భూములపై అక్రమ వెంచర్ యత్నం ఖండనీయం - భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)



ప్రజాభూమి ప్రతినిధి :ఏర్పేడు

ఫిబ్రవరి 17, మంగళవారం ఉదయం 10 గంటలకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మండల నాయకులు సంబంధిత భూమిని ప్రత్యక్షంగా పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ... ఏర్పేడు మండలం వికృతమాల పంచాయితీ పరిధిలో ఉన్న డీకేట్ అసైన్ చేసిన భూములను సర్వే నెం:125 నుండి 444గా మార్పులు చూపిస్తూ 444-1, 444-2, 444-3గా విభజించి వెంచర్ వేయడానికి జరుగుతున్న ప్రయత్నం తీవ్రంగా ఖండనీయం. జీ.వో.వీం.చీశీ.215 (ఢ:13-05-2016) ప్రకారం అనుమానాస్పదంగా ఎన్ఓసీలు పొందడం, చెరువు హక్కులపై నేరుగా దాడి చేసినట్లే. రైతులకు కలిగే నష్టాలు చిన్న, సన్నకారు రైతులు అప్పులపాలు కావడం, తాగునీటి






ఏపీ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రోహిబిషన్ , ట్రాన్స్ఫర్స్) యాక్ట్, 1977 అసైన్ చేసిన భూముల బదిలీ, రిజిస్ట్రేషన్ నిషేధించబడినప్పటికీ, నుండి పంట కాలువలకు వెళ్లే సహజ నీటి మార్గాన్ని బుద్చడం రైతుల సాగునీరు లేక పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు పడిపోవడం, సమస్యలు పెరగడం. అదేవిదంగా పర్యావరణానికి కలిగే ముప్పుకలిగే ప్రమాదం చెరువు--కాలువ సహజ ప్రవాహ వ్యవస్థ ధ్వంసం, వర్షాకాలంలో వరద ముప్పు, పక్షులు, జలచరాలకు నివాస స్థలాల నష్టం, భూమి సహజ స్వరూపం మార్పు చెందడం. పై తెలిపిన భూములపై తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి, అక్రమ రిజిస్ట్రేషన్లు మరియు ఎన్ఓసీలను రద్దు చేయాలని, చెరువు--కాలువలను యథాస్థితికి తీసుకురావాలని, ఈ అక్రమాలకు సహకరించిన ప్రతి ప్రభుత్వ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ అంశంపై మరింత సమగ్ర పరిశీలన కోసం సిపిఐ తిరుపతి జిల్లా నాయకత్వం రెండు మూడు రోజుల్లో ప్రాంతాన్ని సందర్శించనున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతులు, గ్రామ ప్రజలతో కలిసి బహిరంగ ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ రేణిగుంట మండల కార్యదర్శి వైయస్ మనీ, సిపిఐ ఏర్పేడు మండల కార్యదర్శి సర్దార్ శివకుమార్, నాయకులు జనార్ధన్, వినోద్, కార్తీక్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## భూ అమృత్ రైతులతో ముఖాముఖి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తిలో భూ అమృత్ రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఏఎస్ అధికారి ఏపీఎస్ సిడిఎల్ చైర్మన్ అండ్ డైరెక్టర్ శివశంకర్, రాష్ట్ర అటవీ శాఖ సలహాదారు అంకారావు, మాజీ శాసనసభ్యులు ఎస్ సీ వి నాయుడు హాజరయ్యారు. గ్రామీణ శాస్త్రవేత్తలు చంద్రశేఖర్ నాయుడు, హరిబాబు నాయుడు బృందం ఆధ్వర్యంలో భూ పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయం, ఔషధ మొక్కల పై అవగాహన సమావేశం జరిపారు. ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రకృతి సంపద ఏ ఒక్కరి సొంతం కాదనేది పరమేశ్వరుడు తెలియజేశారని వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో విషతుల్యం కానీ ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవాలని బావి తరాలకు ప్రకృతి సంపదలు అందించాలన్నారు. రాష్ట్ర అటవీశాఖ సలహాదారు అంకారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహోన్నత లక్ష్యంతో చేపట్టిన గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రకృతిలో వివిధ రకాల మొక్కల ఆవశ్యకత, వాటిలో ఉన్న ఔషధ గుణాలను వివరించారు. ప్రతి ఇంటిలో లోపల తులసి వెలుపల వేపచెట్టు ఉండాలని, ఊరిలో రావి చెట్టు, ఊరి వెలుపల మరి చెట్టు ఉండాలన్నారు. పంచభూతాలను కలుషితం చేస్తే సమాజం నష్టపోతుందని, ప్రకృతిని కాపాడుకుంటూ మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుంటూ సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. కలుపు మొక్క వయ్యారి బొమ్మ ఎలా నివారించాలో వివరించారు. గ్రామీణ పరిశోధకులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఐఏఎస్ అధికారి తిరుపతి ఏపీఎస్ డిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి అంటే ప్రకృతి సంపద భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని సంపదంటే ఆరోగ్యమేని ఆ ఆరోగ్యం కాపాడుకోవాలంటే కలుషితం లేని ఆహారం కావాలంటే భూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయాన్ని చేసేలా రైతుల లో మార్పు కోసం ప్రయత్నించాలన్నారు. గ్రామీణ శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు చేయాలని అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను గ్రామీణ శాస్త్రవేత్తల బృందం, ఎస్ సి వి దిలీప్, స్థానిక రైతు నాయకులు ఘనంగా సత్కరించారు.



## ఘనంగా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

### -6,344 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ





ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిగ, మండలంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో విస్తృతంగా కార్యక్రమం నిర్వహించారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ టాబ్లెట్ అయిన ఆల్బెండజోల్ నమిలి మింగించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, మండల టీడీపీ కన్వీనర్ సుధాకర్ నాయుడు, ఎంఈఓ--2 సుబ్రమణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ యమున, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. పిల్లలకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం, శుభ్రమైన ఆహారం మరియు తాగునీరు తీసుకోవడం ద్వారా నులిపురుగులను నివారించవచ్చని తెలిపారు. మల విసర్జన అనంతరం, భోజనం చేసే ముందు, మట్టిలో ఆడిన తర్వాత, మట్టి పనులు చేసిన తర్వాత మరియు ఇతరులకు ఆహారం వడ్డించే ముందు చేతులను సక్రమంగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించడం కూడా అత్యంత అవసరమని తెలిపారు.మండలంలోని 58 అంగన్వాడీ కేంద్రాలు, 50 ప్రభుత్వ పాఠశాలలు, 6 ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తం 6,344 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈరోజు గైర్హాజరైన విద్యార్థులకు ఫిబ్రవరి 24న మాత్రలు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, పాఠశాల ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు.

## స్విమ్స్ కార్మికులకు అధికారులు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### యాస్కి కమిటీ నివేదికను బయటపెట్టాలి - వేతనాలు పెంచాలి

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి

యాస్కి కమిటీ నివేదికను బయటపెట్టాలి. స్విమ్స్ కార్మికులకు న్యాయం చేయాలి. అమలు చేయకపోవడంతోనే దశల వారి ఆందోళన కార్యక్రమం చేపడుతున్నాం నేడు మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీదేవి కాంప్లెక్స్ లోని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్మీట్లో స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె వేణుగోపాల్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్ మాధవ్, సిఐటియు నగర అధ్యక్షురాలు పి బుజ్జి, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి రవి మీడియా సమావేశంలో ప్రసంగించారు. వారు మాట్లాడుతూ తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం ఉన్న శానిటేషన్ హోదాను తొలగించి, వార్డు బాయిలుగా పరిగణించాలని. కార్మికులకు సంబంధించిన యాస్కి కమిటీ నివేదికను బయటపెట్టి కార్మికులకు వేతనాలను వెంటనే పెంచాలని. ఈ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కార్మికులు మరియు సిఐటియు పదేపదే టిటిడి మరియు స్విమ్స్ యాజమాన్యాలను కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం కార్మికులు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తుందన్నారు. గత సంవత్సరం కార్మికులు చేసిన సమ్మె సందర్భంగా అధికారులు కార్మికులతో చర్చలు జరిపి మూడు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే మూడు నెలల గడువు ముగిసి 8 నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు కాలేదు. ఆసుపత్రి సేవలకు ఆటంకం కలగకూడదనే బాధ్యతతో కార్మికులు ఓపికగా ఎదురుచూస్తున్నారు. కానీ అధికారులు మాట నిలబెట్టుకోకపోగా, మోసపూరితంగా ప్రవర్తిస్తున్నారన్నారు.కార్మికుల వేతనాల పెంపుకు ఆటంకంగా ఉన్న శానిటేషన్ హోదాను తొలగించి, గతంలో లాగా వార్డు బాయిలుగా పరిగణిస్తూ వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మూడు నెలల గడువు కోరారు. టీటీడీ ఈవో, కలెక్టర్, స్విమ్స్ డైరెక్టర్ తదితర పెద్దలు సమావేశమై ఇచ్చిన హామీని కార్మికుల సమక్షంలో ప్రకటించారు. ప్రకటించి ఏడాది కాలం కావస్తున్నప్పటికీ హామీలు అమలు చేయకపోవడం దారుణం. కార్మికుల సహనాన్ని పరీక్షించడం దారుణం.కార్మికుల ఉద్యమంపై ఎస్మా ప్రయోగించడానికి ఉన్న శ్రద్ధ సమస్య పరిష్కరించడానికి లేదు ఎందుకు? పేదలన్న కారణం ఒక్కటే కదా? దళితులంటే చిన్నచూపు, దళిత మహిళలంటే లెక్కలేని తనం, దురంకారంతో ప్రవర్తిస్తున్న అధికారుల వైఖరి మారేది ఎన్నడు? ఇచ్చిన హామీలను కూడా అమలు చేయించుకోవడానికి పేదలు అల్లాడిపోవాలా? ఆకలితో అలమటించాలా? అందుకే సిఐటియు కార్మికులు కోరుతున్న న్యాయమైన డిమాండ్లకు అండగా నిలబడింది.సమ్మె సమయంలో అధికారులు అంగీకరించిన అన్ని డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. అధికారులు పట్టించుకోకపోవడం వల్లే మరోమారు కార్మికులు పోరాట మార్గాన్ని ఎంచుకోవాల్సిన స్థితి ఏర్పడింది. దీనికి టీటీడీ మరియు స్విమ్స్ యాజమాన్యాలదే బాధ్యత. కార్మికుల ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగితే సిఐటియు గట్టిగా ప్రతిఘటిస్తుంది. కార్మికుల న్యాయవైన డిమాండ్ల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో కార్యక్రమాలకు సన్నద్ధమవుతున్నాము. కరపత్రాల విడుదల, నిరసన ప్రదర్శనలు, గేటు మీటింగులు, వినతి పత్రాల సమర్పణ వంటి కార్యక్రమాలను నిర్వహించుచున్నాము. అనంతరం కూడా అధికారులు స్పందించకపోతే స్విమ్స్ ఆసుపత్రి వద్ద రిలే నిరాహార దీక్షలను చేపట్టాలని యూనియన్ నిర్ణయించింది. సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని మరోమారు అధికారులను కోరుతున్నాము.ఈ న్యాయ పోరాటానికి మీడియా మిత్రులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, మేధావులు మరియు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని సిఐటియు కోరుతున్నది. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కార్మికులు గోపి వి సూరి వెంకటేష్ మారి ముత్తు తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సమగ్ర సమాచార సర్వే త్వరగా పూర్తి చేయండి

### పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి - కమిషనర్ ఎన్. మౌర్య

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి



ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో కుటుంబ సమగ్ర సమాచార సర్వే, పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., బిపిఎస్ దరఖాస్తుల పరిష్కారం, నక్ష(రీసర్వే), పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా స్వర్ణ వార్డు కార్యదర్శులతో మంగళవారం కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి కుటుంబంలోని వారి యొక్క ఆర్థిక, సామాజిక, విద్య తదితర స్థితిగతులను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. నక్ష (రీసర్వే) పనులను గడువు లోపు పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర పన్నులను త్వరగా వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. బి.పిఎస్, ఎల్.ఆర్.ఎస్., దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. ఈ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వర్ణ వార్డు కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కాలువల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించి, పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. కుటుంబ సమగ్ర సమాచార సర్వేకి వచ్చే మా స్వర్ణ వార్డు కార్యదర్శులకు సమాచారం అందించి సహకరించాలని, పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు,ఏసిపి లు, తదితరులు పాల్గొన్నారు.

## పని భారం తగ్గించాలంటూ వీఆర్వోలు ఆందోళన - వీఆర్వోల సంఘం అధ్యక్షుడు తేజ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ.






తిరుపతి జిల్లా బి ఎన్. కండ్రిగ మండలంలో వీఆర్వోలపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించాలని మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోల డివిజన్ నాయకుడు భాస్కర్ మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు తేజ రెడ్డి డిమాండ్ చేస్తూ వీఆర్వోలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజనల్ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ మండలంలో ఏ కార్యక్రమం జరిగినా వీఆర్వోలను ఉపయోగించుకుంటున్నారని ముఖ్యంగా పంచనామాలు, కోర్టు కేసులు సంబంధిత పనులు తదితర అన్ని విధుల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు. తాము నిర్వహించాల్సిన అసలు విధులతో పాటు ఇతర శాఖల పనులు కూడా అప్పగించడం వల్ల తీవ్ర పని భారం పెరిగిందన్నారు.పని ఒత్తిడి కారణంగా అనేక మంది వీఆర్వోలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తమకు కేటాయించిన బాధ్యతల మేరకే పని చేయగలమని, అదనపు పనులను తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తేజ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ పనులే కాకుండా సచివాలయం పనులు ఎంపీడీవో కార్యాలయంలోని పనులు రీ సర్వేలో ఎక్కువ ఒత్తిడితో చాలామంది అనారోగ్య పాలవుతున్నారని వీఆర్వోలపై పడుతున్న అదనపు భారం తగ్గించి, స్పష్టమైన విధుల నిర్వచనంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు బాల మురళి మధు ఈశ్వరయ్య ఆదిలక్ష్మి అనీఫ్ పాండు చెంగయ్య పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసమంగాపురం బ్రహ్మోత్సవాలు నిర్వహణపై అధికారులను సన్మానించిన గ్రామస్తులు..!

### -- తిరుమల తరహాలో వైభవంగా ఉత్సవాలు -- డిప్యూటీ ఈఓ వరలక్ష్మి బృందానికి గ్రామస్తులు ప్రశంసలు...

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను తిరుమల తరహాలో అత్యంత భక్తిశ్రద్ధలతో, విజయవంతంగా నిర్వహించిన టీటీడీ అధికారులను గ్రామస్తులు మరియు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఘనంగా సత్కరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చేసిన అధికారుల తీరును గ్రామస్తులు అభినందించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో అహర్నిశలు శ్రమించిన డిప్యూటీ ఈఓ వరలక్ష్మి ని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఉత్సవాలలో శ్రమించిన అధికారులు గోపీనాథ్ (ఏ.ఈ.ఓ), రమేష్ (టెంపుల్ ఇన్స్పెక్టర్), రాజ కుమార్, ధనుంజయ్ లను శ్రీనివాసమంగాపురం గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రాజ రాయల్, గ్రామస్తులతో కలసి అధికారులకు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మహేష్, రాజులు, తులసి, కమలనాభుడు, భానుప్రియ, పుష్ప, ముని కుమార్, ముని చంద్ర, గురునాథ్, పూల నిరంజన్ తదితరులు పాల్గొని అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారుల సేవలను గుర్తించి గ్రామస్తులందరూ ఐకమత్యంతో సత్కరించడం పట్ల టీటీడీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగాటిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజా రాయల్ మాట్లాడుతూ...మన ఊరి శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈసారి ఒక చరిత్రను సృష్టించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా, తిరుమల శ్రీవారి ఉత్సవాలను తలపించేలా ఇంతటి క్రమశిక్షణతో వేడుకలు జరగడం మనందరికీ గర్వకారణం. దీని వెనుక అధికారులు మరియు వారి బృందం పడ్డ కష్టం సామాన్యమైనది కాదు. భక్తుల రద్దీని నియంత్రించడంలో కానీ, సౌకర్యాల కల్పనలో కానీ అధికారులు చూపిన అంకితభావం నిజంగా అభినందనీయం. రాజకీయం పక్కన పెట్టి, మన గ్రామానికి పేరు తెచ్చిన అధికారులను గౌరవించుకోవడం మన బాధ్యత. స్వామి వారి సేవలో తరించిన ఈ అధికారులకు ఆ వేంకటేశ్వరుడి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారమే అందిస్తూ మన ఆలయ కీర్తిని మరింత పెంచాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర ..!

- రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి అవసరమైన నిధులు ఏవీ ?
- సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ కేంద్రాలుగా మారుతున్నాయి
- తల్లికి వందనంపై విధించే కోతలతో అర్హులకు తీరని అన్యాయం
- రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి






ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:

కూటమి ప్రభుత్వం గత మూడు రోజుల క్రితం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో నిరుపేదలకు అమలు చేయాల్సిన నాలుగు సంక్షేమ పథకాలకు ఒక్క రూపాయి కేటాయించక పోవడమే కాకుండా ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రకు తెరలేపారు.. అందులో భాగంగానే బడ్జెట్లో విద్యారంగానికి అవసరమైన మేరకు నిధులు కేటాయింపు జరగలేదు.. నారాయణ, చైతన్య విద్యాసంస్థలను బాగు పరచే ప్రయత్నంలో భాగంగానే విద్యారంగానికి నిధులు కేటాయించకుండా చేశారు.. ఇది నిజం" అంటూ రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఘాటుగా ఆరోపించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విద్యార్థి సంఘం నేతలతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీరని అన్యాయం జరిగిందని, పేద విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ పథకంలో రూ.8900 కోట్లు బకాయిలు వుండగా కేవలం 1200కోట్లు ఇస్తున్నట్టు చెప్పి కేవలం కాగితాలకు పరిమితం చేశారన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యను ఇవ్వడానికి అవసరమైన నిధులను బడ్జెట్లో పెట్టుకోలేక విద్యాశాఖామంత్రి నారా లోకేష్ విఫలం చెందారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక విశ్వ విద్యాలయాల పాలక మండళ్ల సమావేశాలు ఒక్కసారి కూడా జరుపకుండా ఒకవేళ జరిగినా నాలుగు గోడల మధ్యన జరిపించి చేతులు దులుపుకున్నారన్నారు. యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలను మంటగలిపి రాజకీయ వేదికలుగా మార్చేసుకున్నారని ఆరోపించారు. పేద విద్యార్థులకు అందించే తల్లికి వందనం పథకంలో లబ్ధిదారులపై వివిధ రకాల ఆంక్షలు విధించి కోతలు పెట్టడంతో చాలా మందికి అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో 80 లక్షల మందికి తల్లికి వందనం ఇవ్వాల్సి ఉండగా ఇప్పుడు బడ్జెట్ లో 67 లక్షల మందికి సరిపడే నిధులు కేటాయించడయాచూస్తుంటే ఇంకా ఎంత మంది లబ్ది దారుల్ని తొలగిస్తారో తెలియడం లేదన్నారు. సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలకు చేసిన మూడు వందల కోట్ల రూపాయల కేటాయింపులు విద్యార్థుల సంక్షేమానికి ఏమాత్రం సరిపోవని, ఇప్పటికే సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ కేంద్రాలుగామారిపోయాయన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందక, వైద్య సదుపాయాలు లేక, కనీస వసతులు లేని కారణంగా కలుషితమైన వాతావరణంలో దుర్భరంగా బ్రతుకుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి నాడు -- నేడు పథకంతో 32 వేల పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తే ఈ ప్రభుత్వం ఆ పథకం నామరూపాలు లేకుండా చేస్తోందన్నారు. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను పేదలకు దూరం చేసే కుట్ర జరుగుతోందని, చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు మేలు కలిగించేందుకే అలా చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నేతలు ఓబుల్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, చంగల్ రెడ్డి, వినోద్ కుమార్, రఫీ, యశ్వంత్ కుమార్ రెడ్డి, హరిబాబు, శేషారెడ్డి, ప్రదీప్ కుమార్,మోహన్ వున్నారు.



## ఉత్సాహంగా టీటీడీ ఉద్యోగుల క్రీడా పోటీలు ..!

### - టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీలు మంగళవారం ఉత్సాహంగా సాగాయి..




ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

టిటిడి ఉద్యోగుల తేడా పోటీలు మంగళవారం ఉత్సాహంగా సాగాయి. ఇందులో భాగంగా 45 ఏళ్ల లోపు పురుష ఉద్యోగుల బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో మల్లికార్జున విజయం సాధించగా, కిరణ్ రన్నరప్గా నిలిచారు. 45 ఏళ్లలోపు మహిళల షటిల్ సింగల్స్ పోటీల్లో అలేఖ్య విజయం సాధించగా, ప్రియాంక రన్నరప్గా నిలిచింది. షటిల్ డబుల్స్ పోటీలలో సౌజన్య, అలేఖ్య జట్టు విజయం సాధించగా, భానుప్రియ, భవ్య శ్రీ జట్టు రన్నరప్గా నిలిచారు.45 ఏళ్లు పైబడిన మహిళల షటిల్ సింగిల్స్ పోటీల్లో స్వప్న మంజరి విజేతగా నిలవగా, రాజేశ్వరి రన్నరప్గా నిలిచింది. షటిల్ డబుల్స్ పోటీలలో స్వప్న మంజరి, విజయలక్ష్మి విజయం సాధించగా, సునంద, శ్రీలక్ష్మి రన్నరప్గా నిలిచారు.

## అకస్మాత్తుగా తనిఖీ చేసిన గ్రంథాలయం చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు





తొట్టంబేడు శాఖ గ్రంథాలయము ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి. తొట్టంబేడు శాఖా గ్రంథాలయ తనిఖీ సందర్భంగా చైర్మన్ గురువారెడ్డి రీడర్స్ సంబంధించిన రిజిస్టర్ను హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసి అదేవిధంగా కాంపిటేటివ్ సంబంధించిన బుక్స్ ఎన్ని ఉన్నాయని వివ రాలను తెలుసుకొని వాటన్నింటి అందు బాటులో తీసుకొచ్చి పాఠకులకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అన్ని బుక్స్ కూడా అందుబాటులో ఉంచాలని గ్రంథాల అధికారిని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా అందుబాటులో ఉన్న రీడర్స్ ద్వారా సమాచారాన్ని తెలుసుకొని అక్కడ భవనం పాడై ఉండటం వల్ల నూతన భవనంను పరిశీలించి అక్కడ ఎలక్ట్రికల్ పనులు పెండింగ్లో ఉండడంతో మూడు లక్షల రూపాయలతో ఎస్టిమేట్ని కూడా జిల్లా కలెక్టర్ వారికి పంపి ఉన్నామని త్వరలో భవనాన్ని పాఠకులకు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని విషయాన్ని చైర్మన్ తెలియజేసారు. లైబ్రరీలో మొత్తం పుస్తకాలను వాటికి సంబంధించిన వివరాలను స్థానిక గ్రంథాలయ అధికారి హరిక్రిష్ణ ద్వారా తెలుసుకొని అన్నింటినీ పరిశీలించిన చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## గుడిమల్లం పరమేశ్వరు స్వామి గిరిప్రదక్షిణలో అన్నదానం కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం పరశురామేశ్వర స్వామి గిరి ప్రదక్షణ కార్యక్రమం లో భాగంగా గోవిందవరం గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది,ఈ కార్యక్రమం లో పేరం ధనం జయులు నాయుడు. గుడిమల్లం గుడి ఛైర్మన్ బత్తల గిరి నాయుడు. బాలాజ నాయుడు. శివశంకర్ రెడ్డి. పాపిరెడ్డి. పున్నారావు.సూరినాయుడు. బాబు నాయుడు. చిరంజీవులు నాయుడు. మణి నాయుడు, రమేష్, భూపతి నాయుడు సురేంద్ర, చలపతి, మహేష్, భాస్కర్,దొరస్వామి ,మునికృష్ణ,సురేష్, కేక్ రమణ, రాచటి సుబ్రహ్మణ్యం, క్రిష్ణప్ప మొదలియర్, సీతపతి ఆచారి, దినకర్ నాయుడు , సుధాకర్ నాయుడు వై. మనోహర్ నాయుడు, మరియు వివిధ గ్రామాల ప్రజలు మండల కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్కి స్వాగతం పలికిన బిజెపి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట





తిరుమల శ్రీవారి దర్శనానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చ, జాతీయ అధ్యక్షుడు డా.కె. లక్ష్మణ్ కి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఆధ్వర్యంలోతిరుపతి అంతర్జాతీ య విమానాశ్రయంలో బిజెపి నాయకులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొదలి యార్ కార్పొరేషన్ డైరెక్టర్ బీడీ బాలాజీ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వరప్రసాద్, వన్నెకుల క్షత్రియ రాష్ట్రడైరెక్టర్ తేజవతి ,రేణిగుంట మండల ఉపాధ్యక్షులు రాజారా యల్. ప్రధాన కార్యదర్శి పురుషోత్తం. వెంకటరమణారెడ్డి , యువ మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్. వేణుగోపాల్. వెంకటరమణారెడ్డి. పాల్గొన్నారు .అనంతరం ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కూరకాల్వ వేణు ముదిరాజ్. ని జాతీయ అధ్యక్షులు అభినందించారు, జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్. వేణు ముదిరాజు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గురుకుల విద్యార్థులు అదృశ్యం కాలేదు -- సీఐ మంజునాథ్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, రేణిగుంట




రేణిగుంట విమానాశ్రయ సమీపం లోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు అదృశ్యమ య్యారనే వార్తలను రేణిగుంట రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి ఖండించారు. మంగళవారం పాఠశాలను సందర్శించి ప్రిన్సిపాల్ రాధాకృష్ణను విచారించారు. హోమ్సిక్ కారణంగా వెళ్లాలనుకున్న విద్యార్థులను సిబ్బంది గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. రిజిస్టర్, ఫోన్ నంబర్ల ద్వారా వారు సురక్షితంగా ఉన్నట్టు నిర్ధారించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు అదృశ్యమయ్యారనే వార్తలు అసత్యమని ప్రిన్సిపాల్ రాధాకృష్ణ స్పష్టం చేశారు. పాఠశాల ప్రహరీ గోడ దూకి బయటకు వెళ్లారని ప్రచారం జరిగినప్పటికీ, హాజరు నమోదు ప్రకారం విద్యార్థులంతా సురక్షితంగా ఉన్నారని తెలిపారు. ఆరో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు లంచ్ సమయంలో బయటకు వెళ్లిన మాట నిజమని, ఆటో డ్రైవర్ సమాచారం మేరకు వెంటనే వారిని గుర్తించి తల్లిదండ్రులను పిలిపించి అప్పగించినట్లు వివరించారు.

ప్రజాభూమి


# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించిన డాక్టర్ చక్రపాణి

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట



రేణిగుంట,జిల్లాపరిషత్ బాలికలఉన్నతపాఠశాలలో నేషనల్ డీ వార్మింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చక్రపాణి మరియు రేణిగుంట ఎంపీడీవో రవిచంద్ర , హెడ్మాస్టర్ శ్రీమతి శ్యామలతో కలిసి విద్యార్థినులకు ఆల్ బెండజోల్ మాత్రలు మ్రింగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలో 1 నుండి 19 సంవత్సరాలు వయసు కలిగిన 24053 మంది పిల్లలకు మండలం లోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలు,అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల కడుపులో,ప్రేవులలో ఉన్న నులిపురుగుల నిర్మూలనకై ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.



మండలాభివృద్ధి అధికారి విద్యార్థులలో రక్తహీనతను తగ్గించి కఆరోగ్యాన్ని మెరుగు పరచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొంటూ, చిన్నారుల్లో నులిపురుగుల వలన వచ్చే అనర్థాలను గురించి వివరించారు. ఏదైనా కారణం చేత గైర్హాజరైన పిల్లలకు 24 వ తేదీన మాప్ అప్ డే రోజున ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగిస్తారని అన్నారు. 1నుంచి 19 సంవత్సరాల లోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు మరియు కళాశాలలలో ఆశాకార్యకర్త,ఏఎన్ఎంలు, ఎమ్ఎల్హెచ్పీలు,స్కూల్ టీచర్లు,అంగన్వాడీలు అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు రక్తహీనత గురించి, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత,నులిపురుగుల నివారణ గురించి అలాగే బహిరంగ మలవిసర్జన చేయరాదని అది అనాగరికమని, మరుగుదొడ్లు,టాయిలెట్స్ వాడుకోవాలని మండల అభివృద్ధి అధికారి శ్రీ రవిచంద్ర తెలిపారు. మండల వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అనేక ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు మరియు సేవల ద్వారా ప్రజారోగ్యానికి సేవలు చేస్తోదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి, ఎంపీడీవోరవిచంద్ర, ప్రధానోపధ్యాయిని శ్రీమతి శ్యామల,హెల్త్ సూపర్వైజర్ కామరాజు, ఏఎన్ఎం రేవతి,విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్త శాంతి, పాల్గొన్నారు.

# మినీ కబడ్డీ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్




ప్రజా భూమి ప్రతినిధి తడ

మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తడ బాయ్స్ హై స్కూల్) గ్రౌండ్‌లో మినీ కబడ్డీ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ పోటీలలో సంస్థకు చెందిన 26 పాఠశాలల నుండి మొత్తం 18 జట్లు పాల్గొన్నాయి. అందులో బాలుర జట్లు 9, బాలికల జట్లు 9 పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి. ఈ టోర్నమెంట్‌లో తడ బాయ్స్ హై స్కూల్ బాలుర జట్టు విజేతగా నిలిచింది. జి.ఎస్.ఆర్ మున్సిపల్ హై స్కూల్, గూడూరు జట్టు రన్నర్‌గా నిలిచింది. బాలికల విభాగంలో గూడూరు మండలం దిగుపాలెం పాఠశాల జట్టు విజేతగా నిలవగా, రన్నర్‌గా మరో జట్టు నిలిచింది. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు తడ మండల విద్యాశాఖ అధికారి వేముల మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ క్లస్టర్ మేనేజర్ ఆనంద్ , తడ బాయ్స్ మరియు గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వేముల మాట్లాడుతూ, మ్యాజిక్ బస్సు సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల పిల్లలకు కబడ్డీ మ్యాట్లపై పోటీలు నిర్వహించడం మంచి అవకాశమని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్సు పీసీ సుమంత్, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వెలుగులు నేటికీ 70 సంవత్సరాలు

ప్రజా భూమి ప్రతినిధి: సూళ్లూరుపేట



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట కు విద్యుత్ వెలుగులు వచ్చి నేటికీ 70 సంవత్సరాలు నిండాయి, ఒకనాటి చిన్న గ్రామమైన సూళ్లూరుపేట లాంతర్లతో చిన్న చిన్న బుడ్డి దీపాలతో మినక్కు మినుక్కుమంటూ మినకర పురుగులు వలె ఉన్నటువంటి గ్రామం దినదిన అభివృద్ధి చెంది పంచాయతీగా ఆవిర్భవించిన తరుణంలో గుడ్డి దీపాలతో ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలు ఎంతో ఇబ్బందిగా జీవన శైలిని సాగిస్తున్న తరుణంలో ఆనాటి పంచాయతీ ప్రెసిడెంట్ అయినటువంటి కాలింగ రాజగోపాల్ శెట్టి పంచాయతీ అభివృద్ధి చెందాలి అంటే వసతులు ఎంతో అవసరమని కృషిచేసి ఆనాటి ప్రభుత్వాన్ని ఒప్పించి విద్యుత్ సరఫరాని 1956 ఫిబ్రవరి 17వ తారీఖున ఆనాటి ఉప ముఖ్యమంత్రి అయినటువంటి నీలం సంజీవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు, మొదటిసారిగా బాపూజీ వీధిలో కర్రల సహాయంతో విద్యుత్ కాంతులు వెదజల్లే, ఆనాటి నిస్వార్థపరుడైన రాజకీయ నాయకుడి కృషి నేటికీ 70 సంవత్సరాలు నిండి చిన్న గ్రామీణ సూళ్లూరుపేట నేడు మున్సిపాలిటీగా నియోజకవర్గ హెడ్ క్వార్టర్ గా ఏర్పడింది

# స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ కు శ్రీకృష్ణదేవరాయ సేవా రత్న జాతీయ పురస్కారం

ప్రజభూమి,పులివెందుల



ఆంధ్రప్రదేశ్ కడప జిల్లాలోని బ్రహ్మంగారి మఠం తోటపల్లి గ్రామం శ్రీ అచలానంద ఆశ్రమం నందు నిర్వహించిన రాయల జాతీయ మహాకవి సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి శ్రీకృష్ణదేవరాయ జాతీయ సేవా రత్న అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పులివెందులకు చెందిన స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్ సేంద్రియ ఆధారిత పురుగుమందుల తయారీలో పరిశోధనలు చేస్తున్నందుకుగాను శ్రీకృష్ణదేవరాయ ఫౌండేషన్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్కు అవార్డును శ్రీ అచలానంద స్వామి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసిరెడ్డి లు అందజేశారు. డాక్టర్ శివశంకర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా సేంద్రియ ఎరువుల వినియోగంపై పలు రకాలైనటువంటి పురుగుమందులను తయారు చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ మాట్లాడుతూ తనకు అవార్డు ఇచ్చినందుకు శ్రీకృష్ణదేవరాయ ఫౌండేషన్ చైర్మన్ అల్లం రంగ నాయకులు రాయల్ , రాయల భవన విజయం సాహిత్య వేదిక అధ్యక్షులు బొల్లు రామమోహన్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు తనకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని రైతాంగానికి మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సదస్సులో మాజీ రాజ్యసభ సభ్యులు ఎన్ తులసి రెడ్డి , సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి , శ్రీ అచలానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి , జడ్జి శివశంకర్, శ్రీకృష్ణ దేవరాయ ఫౌండేషన్ ప్రతినిధులు కసెట్టి బాలాజీ, తొలిసాకు సురేష్ ,నృత్య కళాకారులు కోడూరు సుమన శ్రీ ,జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింక సుబ్రహ్మణ్యం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విశిష్ట అతిధులు పాల్గొన్నారు.

# అమెరికాకు తొత్తుగా కేంద్రం లోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

దేశంలో ప్రమాదకరమైన రాజకీయాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వహిస్తుందని దేశ ప్రయోజనాలు దెబ్బతినే విధంగా బహుళజాతి సంస్థలకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు కే రామకృష్ణ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక సూర్యకళామందిరం లో సీపీఐ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ముందుగా కె రామకృష్ణ మాట్లాడుతూ పూర్తి వ్యవసాయ ఆధారితమైన దేశంలో వ్యవసాయానికి తీవ్ర నష్టం చేసే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అమెరికా నుండి దిగుమతి చేసుకునే వ్యవసాయ ఉత్పత్తులకు సుంకం లేకుండా గాను అనుమతిచ్చి రైతులను, రైతు ఉత్పత్తులను నాశనం చేస్తుందన్నారు. అమెరికాకు తొత్తుగా మోడీ వ్యవహరిస్తున్నారని ఆయన చెప్పారు. సీపీఐ రాష్ట్ర సమితి కార్యవర్గ సమావేశం రెండో రోజు మంగళవారం కాకినాడలోని సూర్యకళా మందిరంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉదయం విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మన దేశ నిర్ణయాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడం దానికి మోడీ ఖండించకపోవడం పలు అనుమానాలు తావిస్తోందన్నారు.

# తిరుపతి రూరల్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డికి ఘన సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విడుదల మాధవ రెడ్డికి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తిరుపతి రూరల్ మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మునీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అవిలాల సర్పంచ్ చెందిలి వెంకటరమణ గజమాల వేసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.గొల్లపల్లి సర్పంచ్ విడుదల రవి, లింగేశ్వరనగర్ సర్పంచ్ కోటేశ్వరరావు, గాంధీపురం సర్పంచ్ మన్నూరు లక్ష్మీశివ తదితరులు పాల్గొన్నారు. చిన్న గొట్టిగల్లు మండల వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి, రామచంద్రాపురం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వల్లేటి భాను కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్, పార్టీ నాయకులు కొట్టే శంకర్ రెడ్డి, బాబు రెడ్డి, సైకం నాగిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి తదితరులు హాజరై అభినందనలు తెలిపారు. మాధవ రెడ్డి నాయకత్వంలో మండలానికి మరింత అభివృద్ధి చేకూరుతుందని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మార్గదర్శకత్వంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారదర్శక, ప్రజాహిత పాలన అందించేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

# మానసిక, పని ఒత్తిడి తో ప్రాణాలు కోల్పోతున్న సచివాలయ ఉద్యోగులు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



అధిక ఒత్తిడి ఎదుర్కొని రెండు నెలల కాలవ్యవదిలో పదుల సంఖ్యలో ఉద్యోగులు గుండెపోటు రోడ్డు ప్రమాదాలు మరియు ఆత్మ హత్య చేసుకొని చనిపోయారు వారందరికీ అశ్రు నివాళి అర్పిస్తూ తిరుపతి నగరంలో స్వర్ణ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు తోట కూర కోటేశ్వరరావు మరియు తిరుపతి సచివాలయ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో క్రొవొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయం లో వివిధ రకాల సర్వేలు మాతృ శాఖలవారి విధులు ఐ వి ఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ బి ఎల్వో విధులు ప్రతి పనికి టార్గెట్స్ విధించడం సెలవు మరియు పండుగ రోజుల్లో విధులు నిర్వహించమని హుకుం జారీ చేయడం ఆఫీస్ పని గంటల్లో కాకుండా ఉదయం సాయంత్రం సర్వేలు చేయాలి అని ఒత్తిడి చేయడం రోజు వారి ఉద్యోగ విధులకు లొకేషన్ జియో ట్యాగ్ ఫొటోస్ పంపమని వీడియో కాల్స్ చేయడం వంటి చర్యలు వలన సచివాలయ ఉద్యోగులు నిత్యం మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని సచివాలయ ఉద్యోగులు పై చూపుతున్న వివక్ష ను తొలగించి ఒత్తిడి లేని ఉద్యోగ జీవితం ఉండేలా చర్యలు చేపట్టాలి లేనిచో ఉద్యోగులు తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు. కావునా ప్రభుత్వ పెద్దలు ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయి వాస్తవాలు అర్థం చేసుకొని విధులు కేటాయించాలి అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో నాగ మోహన్ ,విద్యాసాగర్ ,ప్రసాద్, మోహన్ కుమార్, సుబ్రహ్మణ్యం, పూర్ణచంద్ర ,నవీన్ రాజా, అలీ అక్బర్, ప్రసాద్ ,దిలీప్, నరేంద్ర, సిద్దు ,మురళి, మస్తానప్ప, జైపాల్, అమరావతి, శాంతి ప్రియ, తేజోవతి, గీత, రజని కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జిల్లాలో అలజడి సృష్టించి విశాఖ జూకి తరలించిన.....

## పెద్దపులి తిరిగి అభయ అరణ్యంలోనికి ప్రవేశం

## పాపికొండలు అభయారణ్యానికి చేరిన పెద్దపులి.

ప్రజాభూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



విశాఖపట్నం జూ నుంచి పాపికొండల అభయారణ్యం లోకి వన్యప్రాణి సంరక్షణ అధికారులు ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో బంధించిన పెద్దపులిని శనివారం వదిలిపెట్టారు. ఇక నుండి ఆ పెద్దపులి అడవిలోనే తిరుగుతుందని అధికారులు తెలిపారు. తూర్పుగోదావరి గోదావరి జిల్లా రాయవరం మండలం కూర్మాపురంలో తుఫాకీ ద్వారా మత్తుమందు ఇచ్చి ఈనెల ఆరున ఆ పెద్ద పులి ని పట్టుకున్న విషయం మాటకులకు విజేతమే. అక్కడి నుంచి ఆ పులిని వైజాగ్ జూ కి అటవీ శాఖ అధికారులు తరలించారు. అయితే ఆ పులి జూలో పంజరంలో ఉన్నట్లు ఉండడంతో ఏమీ తినకుండా తాగకుండా ఉపవాస దీక్షలో ఉన్నట్లుగా వ్యవహరించడంతో జూ అధికారులు ఆ పెద్దపులిని పాపికొండలు అభయారణ్యంలో విడిచిపెట్టారు. ఆ మృగరాజు ని వారం రోజులపాటు అధికారులు, జూ సిబ్బంది పరిశీలించి అనంతరం దానికి జియో టాగ్ అమర్చారు. ఆ పెద్దపులి జూలో ఉన్న సమయంలో మానసిక పరిస్థితిని గమనించిన అధికారులు యవ పెద్దపులి జూ లో కంటే అడవిలో ఉంటేనే మంచిదని నిర్ణయించారు .అందుకనే ఆ పెద్ద పులిని జూ నుంచి తీసుకెళ్ళి పాపికొండల నేషనల్ పార్క్ లో గత శనివారం ఉదయం విడిచి పెట్టారండి.దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు అధికారులు విడుదల చేయలేదు. అందుకు కారణం దానిని ఎవరైనా వేటాడి చంపేస్తారని దాని కదలికలను అధికారులు రహస్యంగానే ఉంచుతున్నారు.కాని అడవిలో అడుగు పెట్టినప్పుడు ఆ పులికి నూతన ఉత్సాహం వచ్చినట్లుగా అధికారులు గ్రహించారు. పెద్ద పులి మెడకు జిపిఎస్ ట్రాకర్ ను తగిలించడంతో ఆ పులి అడుగుజాడలు ఎప్పటికప్పుడు అధికారులకు తెలుస్తుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ పులికి ఇలాంటి ట్రాకర్ లేదని చెప్పాలి . అంటే దీనివల్ల ఏం జరుగుతుందంటే ఈ జిపిఎస్ ట్రాకర్ ద్వారా ఆ పులి ఏక్కడున్నది ఎలాగున్నది దాని ఆరోగ్య క్షేమ సమాచారం వంటి వివరాలన్నీ ఎప్పటికప్పుడు అధికారులకు తెలిస్తాయి. అంటే దాని ప్రతి కదలిక అధికారుల కను సన్నలలో ఉంటుంది. దీనికి సంబంధించి వి హెచ్ ఎఫ్ సిగ్నల్స్ ఎప్పటికప్పుడు అధికారులకు అందుతూనే ఉంటాయండి. ఇంత ఒక తతంగమంతా అయితే దీనిని ఎందుకు ఈ విధమైన ఏర్పాటు చేశారంటే ఆ పెద్ద పులి మహారాష్ట్ర మాడోవా అభయారణ్యం నుంచి దారితప్పి సుమారు 650 కిలోమీటర్ల దూరం పయనించి ఈ ప్రాంతానికి వచ్చింది. ఈ పులి గోదావరి నదిని సైతం దాటుకుంటూ ఈ ప్రాంతానికి రావడంతో అలజడి రేపింది. ఈ నేపథ్యంలో పెద్దపులి యొక్క ఆచూకీ తదితర విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకే ఆ పులికి జియో ట్రాక్ ఏర్పాటు చేసినట్లుగా అధికారుల పేర్కొన్నారు. అడవులు సురక్షితంగా ఉండాలంటే అడవి కి రాజు లాగా తిరుగుతూ ఇలాంటి పులులు తిరిగితేనే అవి క్షేమంగా ఉంటాయని అధికారులు అభిప్రాయపడ్డారు. అంతేకాక ఆ పులి ఏ ప్రాంతంలో సంచరిస్తుందో తెలుసుకొని ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే ఉద్దేశంతో ఈ ఏర్పాట్లు చేశారు. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటేనండి ఆ పెద్ద పులికి ఎక్స్‌ప్లోరర్ అనే నామకరణం కూడా అధికారులు చేశారు.

# కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అరెస్టులు చేస్తుంది...

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కూటమి.

## నిరుద్యోగ భృతి ఇస్తానన్న చంద్రబాబు నాయుడు..

## 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేస్తానన్న కూటమి ప్రభుత్వం.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటి మూటలే...

## మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



ప్రజా భూమి ప్రతినిధి కిర్లంపూడి

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకినాడ జిల్లా కిర్లంపూడి లో మాజీ మంత్రి , పీ ఏ సీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం నివాసంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ముద్రగడ పద్మనాభంను, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ముద్రగడ గిరిబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భముగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రి సెంట్రల్ జైలు లో అంబటి రాంబాబును ములాఖత్ లో కలవనున్నామని, ఆ క్రమం లోనే ముద్రగడ పద్మనాభ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశామని అమర్నాథ్ తెలిపారు. ఎన్నికలలో కూటమి పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కూటమి ప్రభుత్వం అరాచలకు పాల్పడుతుందని విమర్శించారు. రాజకీయ స్వార్థం కోసం తిరుపతి లడ్డును రాజకీయాలకు వాడుకుంటూ వెంకటేశ్వర స్వామి అప్రతిష్ట చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేసిన వారిని వదిలిపెట్టి మాజీమంత్రి ని జైల్లో పెట్టడం దారుణంమని విమర్శించారు. గడిచిన మూడు బడ్జెట్లో రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. సూపర్ సిక్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక ఇవన్నీ అడుగుతున్న ప్రతిపక్ష పార్టీని అణచివేయాలనే కూటమి ప్రభుత్వం కంకణం గట్టుకుందన్నారు. నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానన్న ముఖ్యమంత్రి నేడు ఆ ఊసే లేదని ఎద్దేవా చేశారు. 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇస్తానని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇప్పటికే భూసే ఎత్తటం లేదని మాజీ మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వం అరాచకాలను గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన మీడియాతో తెలిపారు.

# చిన్నారి రిషిక ప్రియ హత్యపై జాతీయ అధ్యక్షుడు తీవ్ర ఆగ్రహం

### నిందితుడికి కఠిన శిక్ష విధించాలి -ఆర్ సి డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



మదనపల్లి టౌన్ నీరుగుటపల్లిలో 7 ఏళ్ల చిన్నారి రిషిక ప్రియను అతి దారుణంగా హత్య చేసిన ఘటన రాష్ట్రాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్ సి డి ఎస్) జాతీయ అధ్యక్షులు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారంవిలేకరులతో మాట్లాడుతూ ఈ అమానుష ఘటన మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రభుత్వ వైఖరిపై గంభీర ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. చిన్నారి అదృశ్యమైన వెంటనే పోలీసులు అత్యవసరంగా, సమన్వయం తో స్పందించి ఉంటే ఈ పాశవిక హత్యను అడ్డుకో వడం సాధ్యంకాలేదా? అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థలో ఎక్కడైనా నిర్లక్ష్యం, ఆలస్యం, లేదా సమాచారం పంచుకునే లోపం జరిగిందా ? అనే విషయాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా, బాలికల భద్రతపై ప్రభుత్వం పదేపదే హామీలు ఇస్తున్నప్పటికీ, భూమిపై అమలు ఎందుకు బలహీనంగా ఉందో ప్రభుత్వం వివరిం చాలన్నారు. మదనపల్లి వంటి పట్టణాల్లో కూడా చిన్నారులకు భద్రత లేకపోవడం పాలనా వైఫల్యా నికి సంకేతమా? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక కార్యాచ రణ ప్రణాళిక రూపొందించింది? అని ఆయన ప్రశ్నించారు.ఈ కేసులో నిందితుడిని త్వరగా పట్టు కుని చట్టపరంగా అత్యంత కఠిన శిక్ష విధించాలని, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణకు పెట్టాలని ఆయనడిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం, పూర్తి న్యాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయనకోరారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా బాలికలు, మహిళల భద్రత కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ, అత్యవ సర స్పందన బలగాలు, పోలీసు సమన్వయాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. పసి పిల్లలు, మహిళల రక్షణలో ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. ఈ ఘటనపై ఆర్‌సీడీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లెక్కల మణికొండ రెడ్డి, కూడా తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, నిందితుడికి కఠిన శిక్ష విధించి బాధిత కుటుంబానికి త్వరిత న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మూఢ విశ్వాసాలపై అగ్నిజ్వాలగా నిలిచిన బ్రూనో స్ఫూర్తి

### -కె.బసవనపల్లిలో సత్యాన్వేషణ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి తొలి అమరవీరుడైన జియోర్డానో బ్రూనో బలిదాన దినాన్ని సత్యాన్వేషణ దినోత్సవంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కె.బసవన పల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం శాస్త్రీయ చైతన్యానికి వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా జన మవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ ఈటి రామమూర్తి మాట్లాడుతూ, సత్యం కోసం ప్రాణత్యాగం చేసిన బ్రూనో ధైర్యసాహసం ప్రపంచానికి మార్గదర్శకమైందన్నారు. ఆయన బలిదానం అనంతరం ప్రపంచవ్యాప్తంగా విద్యావేత్తల ఆలోచనా విధానంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. సత్యాన్వేషణలో తర్కబద్ధమైన దృక్పథం, ప్రశ్నించే స్వభావం ఎంత ముఖ్యమో బ్రూనో జీవితం స్పష్టం చేస్తుందని పేర్కొన్నారు.ఇందులో భాగంగా కె. రామకృష్ణ మేజిక్ ప్రదర్శన ద్వారా శాస్త్రీయ ప్రయోగాలను విద్యార్థులకు చూపించి విజ్ఞానంపై ఆసక్తిని రేకెత్తించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ, భారతీయ శాస్త్రవేత్తల ఖగోళ శాస్త్ర నైపుణ్యం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని వివరించారు. గణిత ఉపాధ్యాయులు ఎన్. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రశ్నే సైన్సుకు పునాది, సత్య నిరూపణకు నిలిచేది సైన్సే" అని పేర్కొన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వెళ్లి మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వినుత, విజయ, విజయకుమారి, రాఘవేంద్ర, గురుమూర్తి, ఫిజికల్ డైరెక్టర్లు సురేష్, అరుణ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుడ్డ శనిగ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డా. ఎన్.తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

బుడ్డ శనిగ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని, యూరియా కొరత లేకుండా చూడాలని, పెంచిన రసాయనిక ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలం లోని చింతలమడుగు పల్లి గ్రామంలో నాగులయ్య, ఈశ్వరమ్మ రైతు దంపతుల బుడ్డ శనిగ పంట పొలాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి తులసి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ, ప్రకాశం జిల్లాలలో రబీ సీజన్లో బుడ్డ శనిగ ప్రధానమైన పంటని, దాదాపు 12 లక్షల ఎకరాలలో ఈ పంట వేస్తారని అన్నారు. ఈ సంవత్సరం బుడ్డ శనిగ దిగుబడి బాగా వచ్చినప్పటికీ ధర లేని కారణంగా రైతులు లబోదిబో అంటున్నారని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు తో ఫోన్లో మాట్లాడారు. అనంతరం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా బుడ్డ శనిగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, యూరియా కొరత లేకుండా చూడాలని, పెంచిన రసాయనిక ఎరువుల ధరలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తులసి రెడ్డి పేర్కొన్నారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట

చక్రాయపేట మండలం కుప్పం గ్రామం మాజీ సర్పంచ్ మల్ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి మంగళవారం మాజీ సర్పంచ్ మల్ రెడ్డి ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ ను పరామర్శించిన వారిలో ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.



## జేఈఈ మెయిన్స్‌లో ఉషాకిరణ్ పాఠశాల పూర్వ విద్యార్థి ప్రతిభ

ప్రజాభూమి, వేంపల్లె



జేఈఈ మెయిన్స్ మొదటి దశ ఫలితాల్లో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి దాసరి యశస్ చంద్రారెడ్డి 99.667 సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ బి.ఎస్.రమణా రెడ్డి తెలిపారు. తొండూరు మండలం సంతకోవూరు గ్రామానికి చెందిన స్వర్గీయ సైనిక ఉద్యోగి దాసరి ఉత్తమ రెడ్డి, కోడూరు విజయమ్మ ల కుమారుడు యశస్ చంద్రారెడ్డి, ఎటువంటి కోచింగ్ లేకుండా ఇంటి దగ్గరే జేఈఈ మెయిన్స్‌కు ప్రిపేర్ అయ్యి సాధించడం విశేషం. తన తల్లి కోడూరు విజయమ్మ, పాములూరు గ్రామ బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా పనిచేస్తున్నారు. భవిష్యత్తులో బాంబే ఐఐటీలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ చేయడం తన లక్ష్యం అని యశస్ చంద్రారెడ్డి తెలిపారు. తమ పాఠశాల పూర్వ విద్యార్థి సాధించిన విజయం పట్ల పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని వారు ఆకాంక్షించారు.

## జేఈఈ మైన్స్‌లో శ్రీ చైతన్య హైస్కూల్ పూర్వ విద్యార్థిని ప్రతిభ

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ పూర్వ విద్యార్థిని వీరపు శర్వాణి సాయి జాతీయ స్థాయిలో జరిగిన జేఈఈ మైన్స్--2026 లో 99.891 పర్సంటైల్ సాధించి ప్రతిభ చాటింది. శర్వాణి సాయి వేంపల్లెకు చెందిన రిటైర్డ్ ఆర్మీ అధికారి వీరపు రవిశంకర్, ప్రభుత్వ టిజిటి ఉపాధ్యాయురాలు కొసినేపల్లి లక్ష్మి దంపతుల కుమార్తె. చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ చూపిన ఆమె క్రమశిక్షణ, పట్టుదలతో ఈ ఫలితాన్ని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి శర్వాణి సాయిని హృదయపూర్వకంగా అభినందించారు.

## గుడిమల్లం పరమేశ్వరు స్వామి గిరిప్రదక్షిణలో అన్నదానం కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గుడిమల్లం పరశురామేశ్వర స్వామి గిరి ప్రదక్షణ కార్యక్రమం లో భాగంగా గోవిందవరం గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది,ఈ కార్యక్రమం లో పేరం ధనం జయులు నాయుడు. గుడిమల్లం గుడి ఛైర్మన్ బత్తల గిరి నాయుడు. బాలాజ నాయుడు. శివశంకర్ రెడ్డి. పాపిరెడ్డి. పున్నారావు.సూరినాయుడు. బాబు నాయుడు. చిరంజీవులు నాయుడు. మణి నాయుడు, రమేష్, భూపతి నాయుడు సురేంద్ర, చలపతి, మహేష్, భాస్కర్,దొరస్వామి ,మునికృష్ణ,సురేష్, కేక్ రమణ, రాచటి సుబ్రహ్మణ్యం, క్రిష్ణప్ప మొదలియర్, సీతపతి ఆచారి, దినకర్ నాయుడు , సుధాకర్ నాయుడు వై. మనోహర్ నాయుడు, మరియు వివిధ గ్రామాల ప్రజలు మండల కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛభారత్ నిధులతో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లు నిరుపయోగం..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:



పాకాల పంచాయతీలో మెయిన్ రోడ్ లో స్వచ్ఛభారత్ నిధులతో రెండు మరుగుదొడ్లు నిర్మాణం,ఈ-టాయిలెట్ ఒకటి నిర్మాణం చేపట్టి నిరుపయోగంలో ఉన్నాయని సిపిఎం జిల్లా నాయకుడు మధుసూదన్ రావు,జన విజ్ఞాన వేదిక సభ్యుడు ఆనంద్'లు మీడియా ద్వారా తెలియజేశారు.పాకాలకు వస్తున్న ఆరు మండలాల ప్రజలకు మరుగుదొడ్లు, నీటి సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. తక్షణమే వాటిని వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. అధికారులు స్పందించి ప్రభుత్వానికి మంచి పేరు,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.



## ఆర్కే వ్యాలీ ఇంచార్జీ డైరెక్టర్ గా గోపాల్ రాజు బాధ్యతలు

ప్రజాభూమి, వేంపల్లె



ఆర్జీయూకేటి పరిధిలోని ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏవీఎస్ఎస్ కుమారస్వామి గుప్తా అధికారిక వర్క్ కోసం దుబాయ్ కి వెళ్లారు. ఆయన స్థానంలో, నూజివీడు క్యాంపస్ లో సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ లో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ ఎస్ఎస్ఎస్వీ గోపాల్ రాజు మంగళవారం ఆర్కేవ్యాలీ ఇంచార్జీ డైరెక్టర్ గా ఛార్జ్ తీసుకున్నారు.

## కాశీనాయన మండలంలోని 17 పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయఉపాధి హామీ పథకంలో బట్టబయలైన అవినీతి




ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా అడిషనల్ పీడీ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో కాశి నాయన మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంపై సామాజిక తనిఖీ ప్రజావేదిక. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కిందిస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్ నుండి పై స్థాయి అధికారుల అవినీతిపై ఆరా తీసిన అడిషనల్ పీడీ రామలింగారెడ్డి. ప్రతి పంచాయతీలో ఉపాధి పథకంలో అవినీతి చేస్తున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి పై అధికారులకు నివేదిక సమర్పిస్తాము తదుపరి చర్యలు కలెక్టర్ తీసుకుంటారన్న అడిషనల్ పీడీ. మండలంలోని కొన్ని పంచాయితీలతో గవర్నమెంట్ ఉద్యోగులు, వేరే మండలాల్లో జీవనం చేస్తున్న వారి పేర్లు మరియు ఇతర రాష్ట్రాల్లో పీజీలు నడుపుకుంటున్న వారి పేర్లు ఉపాధి హామీ పథకంలో చేర్చి పనిచేయకున్నా డబ్బులు డ్రా చేస్తున్న అధికారుల పనితీరు పై ఆశ్చర్యం వ్యక్తం చేసిన పీడి రామలింగారెడ్డి. రాష్ట్రంలో ఎక్కడలేని అవినీతి కాశీనాయన మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉందన్న పీడీ రామలింగారెడ్డి. మండలంలో అన్ని పంచాయతీలలో కన్నా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గంగన్న పల్లె పంచాయతీలో జరిగిన అవినీతి ఎక్కడ లేదన్న పీడీ.కార్యక్రమంలో డివిఓ జువేద, ఏపీ డి మైథిలి, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, డిఆర్పి లు చిన్నయ్య, కిషోర్, సుబ్బరాయుడు మరియు సంబంధిత అధికారులు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

### - విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, సురక్షిత డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది అని ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర తెలిపారు. సదస్సులో రోడ్డు భద్రతకు సంబంధించి పాటించవలసిన నియమాలు, వాహనాలను సురక్షితంగా నడపడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను ఉదాహరణలతో వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ, యువత సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరమని సూచించారు. సదస్సులో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రధాన, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ బాలకొండ గంగాధర్, కంప్యూటర్ అధ్యాపకులు షఫియుద్దీన్, కిరణ్మయి, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి అభినందనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీకామ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న యన్.యశోద జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని విజయవంతంగా తిరిగి రావడంతో విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి, అధ్యాపకులు అభినందించారు. భారత యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో బెంగళూరులోని రేవా యూనివర్సిటీలో ఈ నెల 2వ తేదీ నుండి నుంచి 8వ తేదీ వరకు వారం రోజుల పాటు జాతీయ సమైక్యత శిబిరంలో ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం నుండి ఆంధ్రప్రదేశ్ టీంలో పాల్గొన్న పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో తమ కళాశాల విద్యార్థిని ఒకరిగా పాల్గొనడం విశేషమన్నారు. కళాశాలలో గత రెండేళ్లుగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగే అనేక కార్యక్రమాలలో ఎన్ఎస్ఎస్ వాలంటరీగా చురుగ్గా పాల్గొంటున్నందున, ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం వారు ఎంపిక చేశారన్నారు. మన రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలను సాంస్కతిక కార్యక్రమాల ద్వారా ప్రదర్శించి, అక్కడి అధికారుల నుంచి ప్రశంసలందుకొని, విశ్వవిద్యాలయానికి, తమ కళాశాలకు పేరు తీసుకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ శంకరయ్య, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీఓ రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, సిబ్బంది. సహచర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫామ్-7 ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### -బి.ఎల్.ఓల సమావేశంలో తహసిల్దార్ వెంకటేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మండల వ్యాప్తంగా ఉన్న పోలింగ్ బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ.లు) వారికి అందుతున్న డీఎస్‌సి, ఫామ్-7తో పాటు ఎస్ఐఆర్‌కు సంబంధించిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిశీలించి, నిర్ణీత గడువుల్లో పరిష్కరించాలని మండల తహసిల్దార్ వెంకటేష్ సూచించారు.



మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో మండలంలోని బి.ఎల్.ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్‌ల వారీగా అందిన ఫిర్యాదులు, వాటి పరిష్కార స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలని, అర్హులైన ఓటర్ల పేర్లు చేర్పించడం, తప్పులు సవరించడం వంటి అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యేకించి ఫామ్-7 కింద ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపులు వంటి విషయాల్లో పూర్తిస్థాయి పరిశీలన జరిపి, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పారదర్శకంగా పని చేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ ఫిర్యాదులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, పనితీరులో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో రెవెన్యూ సిబ్బంది, బి.ఎల్.ఓలు పాల్గొన్నారు.



## క్రీడా ప్రతిభకు వన్నె తెచ్చేలా ప్రభుత్వం కృషి

**- ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

క్రీడా ప్రతిభకు వన్నె తెచ్చేలా ప్రభుత్వం కృషిచేస్తోందని.. ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ క్రీడా ప్రపంచంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్‌టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్‌ఏ) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో అండర్-13, 15, 17, 19 విభాగాల్లో బాలురు, బాలికలకు జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్, సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శాప్ వీసీ అండ్ ఎండీ ఎస్.భరణి,, అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, శాప్ బోర్డు మెంబర్ అరికపూడి రమణారావు, శాప్ పరిపాలన అధికారి రమణా నాయక్, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు తదితరులతో కలిసి ప్రారంభించారు. ముగింపు కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 21, 22 తేదీలలో తిరుపతిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం వివిధ విభాగాలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా సర్టిఫికేట్లు, పతకాలు అందజేశారు. కలెక్టర్ లక్ష్మీశ.. చిన్నారులతో సరదాగా చెస్ ఆడారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షల నిర్వహణ**

**148 పరీక్షా కేంద్రాలలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయి: కలెక్టర్ డీకే బాలాజీ**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన విద్య, వైద్య, ఏపీఎస్ఆర్టీ సీ, పోలీసు, పోస్టల్, మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, రవాణా తదితర శాఖల అధికారులతో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, అదేవిధంగా ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 148 పరీక్షా కేంద్రాలలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యా హ్నం 12:45 వరకు పరీక్షలు జరుగుతాయని, ఆయా శాఖలు సమన్వయం చేసుకుంటూ పరీక్షల నిర్వహణకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పబ్లిక్ పరీక్షలకు 11,941 మంది బాలురు, 10,291 మంది బాలికలు కలిపి మొత్తం 22,232 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పగడ్బందీ పరీక్షల నిర్వహణ నిమిత్తం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, కస్టోడియన్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించామన్నారు.విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎవరికీ పరీక్ష హాల్లోకి సెల్ ఫోన్లు, ఇతర ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని, దీనిపై వారందరికీ అవగాహన కల్పించాలని సూచిస్తూ, ఇది ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఎటువంటి జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు తెరవకుండా మూసి ఉంచాలని, అదేవిధంగా ఆయా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి 144వ సెక్షన్ అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.పరీక్షలు పూర్తయ్యేంతవరకు ప్రతిరోజు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా కేంద్రాలకు విద్యుత్ సరఫరా జరిగే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తాగునీరు వసతి కల్పించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆయా పరీక్షా కేంద్రాల రూట్లలో ఉదయం మధ్యాహ్నం సమయాలలో చాలినన్ని బస్సులను నడపాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులకు సూచించారు.అదేవిధంగా ఈ పరీక్షలకు సమాంతరంగా ఓపెన్ స్కూల్ 10వ తరగతి, రెగ్యులర్ ఇంటర్మీడియట్ విద్యార్థులతో సమానంగా ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు కూడా జరుగుతాయని, మొత్తంగా 2,235 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, ఏఎస్పి వివి నాయుడు, డీఈవో యు వి సుబ్బారావు, జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, విద్యుత్, రవాణా, పోలీసు, తపాలా, విద్య, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.






## విజయవాడలో ఘనంగా వెటరన్స్ డే వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన హోం మంత్రి అనిత**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:-

విజయవాడలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'వెటరన్స్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై సైనిక వీరులకు గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, సైనిక వీరులకు గౌరవ వందనం స్వీకరించడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. యూనిఫామ్‌లో ఉన్నా లేకపోయినా మాజీ సైనికులు సరిహద్దుల్లోనే కాకుండా సమాజంలోనూ, విపత్తుల సమయంలో అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. దేశ నిర్మాణంలో వారి సహకారం అమూల్యమని పేర్కొన్నారు.దేశాన్ని కుటుంబం, కులం, మతం కంటే ఎక్కువగా ప్రేమించడం అంటే ఏమిటో మాజీ సైనికులు తమ సేవల ద్వారా దేశానికి చూపించారని అన్నారు. సైనికులతో సమానంగా త్యాగం చేస్తున్న వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాజీ సైనికుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు. ప్రత్యేకంగా సైనిక్ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మాజీ సైనికుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు.యువత కూడా మాజీ సైనికుల సేవలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, దేశభక్తి లక్షణాలను పెంపొందించుకోవాలని హోం మంత్రి పిలుపునిచ్చారు.



## ఆధునిక ఏ ఐ ఆధారిత బహుభాషా డిజిటల్ సలహా వ్యవస్తే భారత్ విస్తార్

**- వై.వి. సుబ్బారావు**

గుంటూరు ప్రజాభూమి ప్రతినిధి

ఈ రోజు జైపూర్‌లో 17 ఫిబ్రవరి 2026న భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ విస్తార్ (భారత్ విస్తార్) జాతీయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం (లైవ్ టెలికాస్ట్ ) ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు వారు ఈ ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వై.వి. సుబ్బారావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. భారత్ విస్తార్ అనేది వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం రూపొందించిన ఆధునిక ఏఐ ఆధారిత బహుభాషా డిజిటల్ సలహా వ్యవస్థ అని పేర్కొన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా రైతులకు పంటలపై నిపుణుల సలహాలు, మార్కెట్ ధరలు, పంట రుణాలు, పంట బీమా, మరియు ప్రభుత్వ పథకాల వివరాలు ఒకే చోట అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ వ్యవస్థ రైతులు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి, పంట ఉత్పత్తి పెంచుకోవడానికి మరియు నష్టాలను తగ్గించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భారత్ విస్తార్ ద్వారా వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా రైతుల ఆదాయం పెరగడమే కాకుండా, వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మన ప్రాంతంలోని రైతులు ఈ సేవలను వినియోగించుకొని ప్రభుత్వ పథకాల పూర్తి ప్రయోజనాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన భారత ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ మరియు సైంటిస్టులు వ్యవసాయ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు తెలిపారు.



## కడియం లో స్పర్శ కుష్టువ్యాధి నివారణా దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ కుష్టు నివారణా దినోత్సవాన్ని ఈ రోజు ఎం.ఆర్. పాలెం, ఇమ్మానుయెల్ లెప్రోసి కాలనీ, కడియం ప్రాంతంలో నిర్వహించారు. జిల్లా కుష్టు నివారణా అధికారి డా. ఎన్. వసుంధర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కుష్టువ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించే దిశగా వివిధ సూచనలు చేశారు.ఈ సందర్భంగా డా. ఎన్. వసుంధర మాట్లాడుతూ కుష్టువ్యాధి మైకోబాక్టీరియమ్ లెప్రే అనే సూక్ష్మక్రిమి వల్ల కలిగే సాధారణ చర్మవ్యాధి అని, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని తెలిపారు. ప్రారంభ దశలోనే గుర్తించి మల్టీ డ్రగ్ థెరపీ ( ఎమ్డిటి ) చికిత్సను తీసుకుంటే అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించవచ్చని వివరించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ చికిత్స పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉందన్నారు.అంగవైకల్యం ఉన్న రోగులు స్వీయ సంరక్షణ పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతిరోజూ ముఖం, చేతులు, కాళ్లను పరిశీలించుకోవడం, గాయాలు ఉన్నాయా చూడడం, వేడి వస్తువులను నేరుగా తాకకపోవడం, రక్షణాత్మక పాదరక్షలు ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.దాతల సహకారంతో 20 మంది కుష్టు రోగులకు కర్రలు (క్రచెస్ ) నడక కర్రలు (వాకింగ్ స్టిక్స్ ), వాకర్లు, కళ్లజోడ్లు, దుప్పట్లు, కంచాలు, గ్లాసులు పంపిణీ చేశారు. కొన్ని ముఖ్య సూచనలు:కుష్టువ్యాధి శాపం కాదు – ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి.దీర్ఘకాలిక చర్మమచ్చలు, స్పర్శ తగ్గడం, నరాల వాపు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా పరీక్షలు మరియు మందులు అందుబాటులో ఉన్నాయి. చికిత్స ప్రారంభించిన రోగుల ద్వారా వ్యాధి వ్యాప్తి చాలా తగ్గుతుంది.కుష్టు రోగులను వివక్ష చేయకుండా సమాజంలో గౌరవంగా చూడాలి.ఈ కార్యక్రమంలో డా. హారిక (డీఎస్ఎంఓ), డా. జోష్న, పీఎంఓ కె. వీరలక్ష్మి, డీపీఎంఓలు డి. నాగమల్లేశ్వరరావు, కె. వెంకటరావు, ఎస్. మోషే, ఎంఎల్హెచ్పి మనిదీప్తి, ఏఎన్ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల వివరాల సరిపోల్చు ప్రక్రియ వేగవంతం చేయండి



అధికారులను అదేసించిన కాకినాడ పట్టణ ఈ ఆర్ ఓ కే.టీ సుధాకర్

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

గత 2002లో నమోదైన ఓటర్ల వివరాలను 2005 సంవత్సరపు జాబితాతో సరిపోల్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కాకినాడ నగర ఈఆర్వో కేటీ సుధాకర్ బూత్ లెవెల్ అధికారులకు మంగళవారం ఆదేశించారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) విధానం ద్వారా ఓటర్ల వివరాల పరిశీలన పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా చేపట్టాలని స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల వివరాలను ఖచ్చితంగా సరిపోల్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ముందస్తు ఏర్పాట్లకు ఎస్ ఐ ఆర్ విధానం మంచి అవకాశమని, దీన్ని సద్వినియోగం చేసుకుని ఓటర్ల డేటాను పూర్తిస్థాయిలో సరిచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ గోవిందు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు,వీఆర్ఏలు,సర్వేయర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రజాభూమి ప్రతినిధి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు తహశీల్దార్కార్యాలయం ఎదుట అమరావతి జేఏసి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు వీఆర్వోల మండల ప్రెసిడెంట్ ఈపి రాజేష్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి,కార్యదర్శి వేమగిరి గుర్రాజు,ట్రెజరర్ పద్మినిల ఆధ్వర్యంలో వీఆర్వోలు,విఆర్ఏలు,సర్వేయర్లు,రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి తమ సమస్యలను వెంటనే పరిష్కారించాలని నినాదాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఈపి రాజేష్ మాట్లాడుతూ వీఆర్వో,వీఆర్ఏ,సర్వేయర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.వీఆర్వో,వీఆర్ఏ,సర్వేయర్లకు డిడిఓగా స్థానిక ఎమ్మార్వోని నియమించాలని కోరారు.పలు మండల ఉన్నతాధికారుల పని భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన చెందారు.మేము ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు.పనికి మేము వ్యతిరేకం కాదని,మాకు పని నిర్దేశించేది ఒక్కరే అయి ఉండాలని వారన్నారు.అమరావతి జాయింట్ కమిటీ పిలుపు మేరకు మూడు రోజుల పాటు ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు.మా న్యాయమైన సమస్యను పరిష్కరించని ఎడల మార్చి ఒకటవ తేదీ నుండి మా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు . ఎంతో మంది పని భారంతో బలై పో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వోలకు రెవెన్యూ విధు లు మాత్రమే అప్పగిస్తే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించగలమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వీఆర్వోలు, వీఆర్ఏలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొని నిరసన తెలియజేశారు



## కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ పార్టీ నాయకులపై

# కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అరెస్టులు చేస్తుంది

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చ లేని కూటమి**

**నిరుద్యోగ భృతి ఇస్తానన్న చంద్రబాబు నాయుడు..**

**50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేస్తానన్న కూటమి ప్రభుత్వం**

**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటి మూటలే...**

**మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**



ప్రజా భూమి ప్రతినిధి కిర్లంపూడి

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకినాడ జిల్లా కిర్లంపూడి లో మాజీ మంత్రి , పీ ఏ సీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం నివాసంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ముద్రగడ పద్మనాభంను, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి ముద్రగడ గిరిబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భముగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రి సెంట్రల్ జైలు లో అంబటి రాంబాబును ములాఖత్ లో కలవనున్నామని, ఆ క్రమం లోనే ముద్రగడ పద్మనాభ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశామని అమర్నాథ్ తెలిపారు. ఎన్నికలలో కూటమి పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కూటమి ప్రభుత్వం అరాచలకు పాల్పడుతుందని విమర్శించారు.రాజకీయ స్వార్థం కోసం తిరుపతి లడ్డును రాజకీయాలకు వాడుకుంటూ వెంకటేశ్వర స్వామి అప్రతిష్ట చేసేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేసిన వారిని వదిలిపెట్టి మాజీమంత్రి ని జైల్లో పెట్టడం దారుణంమని విమర్శించారు.గడిచిన మూడు బడ్జెట్లో రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. సూపర్ సిక్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయక ఇవన్నీ అడుగుతున్న ప్రతిపక్ష పార్టీని అణచివేయాలనే కూటమి ప్రభుత్వం కంకణం గట్టుకుందన్నారు. నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానన్న ముఖ్యమంత్రి నేడు ఆ ఊసే లేదని ఎద్దేవా చేశారు. 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇస్తానని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇప్పటికే భూసే ఎత్తటం లేదని మాజీ మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వం అరాచకాలను గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన మీడియాతో తెలిపారు.


Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.